WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 06 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 97
పేజీలు: 08 | వెల: రూ.2:00



## వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,ఏప్రిల్5(సాక్ష్యం): వాడీవేడి చర్చలతో పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఇప్పటికే ఈ కొత్త చట్టాన్ని కాంగ్రెస్, , ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. ఈ కొత్త

మిగతా 2 లో..



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

### మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ,ఏప్రిల్5(సాక్ష్యం): శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు.

మిగతా 2 లో..

# గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

## కావాలనే ఫేక్ వీడియోల సృష్టి

- అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి

**హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికివేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంట వా కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు పేర్కొన్నారు.**

హైదరాబాద్,ఏప్రిల్5(సాక్ష్యం): హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు

మిగతా 2 లో..



## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- జపాన్‌లో వారం రోజుల పర్యటన
- 15నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన

హైదరాబాద్,ఏప్రిల్5(సాక్ష్యం): రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం

మిగతా 2 లో..

## శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

- ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు
- నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం
- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు

భద్రాచలం,ఏప్రిల్5(సాక్ష్యం): శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో

మిగతా 3 లో..



## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్5(సాక్ష్యం): రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ

మిగతా 2 లో..

## వక్ఫ్ తరువాత క్రిష్టియన్ల టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టిగా ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్
- వక్ఫ్ బిల్లు వ్యతిరేకంగా ఆప్ ఎమ్మెల్యే పిటిషన్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5(సాక్ష్యం): వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల

మిగతా 3 లో..

## ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

### అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

### ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం**

**అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ**

**బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపణ**



హైదరాబాద్, ఏప్రిల్5(సాక్ష్యం): తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో

మిగతా 3 లో..



## చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

- బీఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కేసీఆర్

గజ్వేల్,ఏప్రిల్5(సాక్ష్యం): తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా

మిగతా 2 లో..

# సంపాదకీయం

## రామో విగ్రహవాన్ ధర్మః

రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహుర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్ధించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉ ంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చందప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం



మొదటిపేజీ తరువాయి..

తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు.
కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.
సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వివాదాస్పదమైన హైదరాబాద్లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్వేర్, సాఫ్ట్వేర్టూల్స్ను సమకూర్చుకోవాలన్నారు. మాజీ ఉ ప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం



మొదటిపేజీ తరువాయి..

పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉ ండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉ ందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ- ÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ మ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి- ÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు



సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు.
ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు.
యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉ కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

చట్టం వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగం, ఆక్రమణలు ఆపడానికి ప్రయత్నిస్తుందని ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. ఈ చట్టం ముస్లింలకు ఎంత మాత్రం వ్యతిరేకం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుతో సహా ఆరు నెలల చర్చల తర్వాత చాలా సవరణలు అంగీకరించారు. అనంతరం రెండు సభల్లో ప్రవేశ పెట్టారు. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది సభ్యులు ఓటు వేశారు. 95 మంది వ్యతిరేకించారు. లోక్‌సభలో 288 మంది సభ్యులు అనుకూలంగా ఉంటే వ్యతిరేకంగా 232 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ చట్టం రాజ్యాంగ ప్రాథమిక హక్కులను ఉ ల్లంఘిస్తోందని కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, %వీ×వీ% ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల పట్ల వివక్ష చపుతోందని, ప్రాథమిక హక్కులను ఉల్లంఘనకు పాల్పడుతోందని పిటిషన్లలో పేర్కొన్నారు. కొత్త చట్టంపై ఆల్-ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మూడు రోజుల నుంచి నిరసనలు తెలుపుతోంది. దేశవ్యాప్తంగా నిరసనలను చేపట్టాలని పిలుపునిస్తోంది. ప్రభుత్వం మాత్రం ఈ చట్టం వల్ల ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని వాదిస్తోంది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత ఉంటుందని పేర్కొంది. ఈ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) చైర్మన్, బిజెపి ఎంపి జగదాంబికా పాల్ మాట్లాడుతూ, "ఒక చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం లభించింది. పేదలు, పస్మాండ ముస్లింలు దీని ద్వారా భారీగా ప్రయోజనం పొందుతారు. కొంతమంది ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. పేదలు, పస్మాండ ముస్లింలకు వక్ఫ్ బోర్డులో ప్రాతినిధ్యం లభిస్తుంది. బిల్లు చాలా పారదర్శకంగా ఉంది. వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం చేస్తున్నారు. పేదలకు ప్రయోజనాలు అందలేదు " అని అన్నారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్,



పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.
ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉ న్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.



## టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ

కరీంనగర్, ఏప్రిల్5(సాక్ష్యం): కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు.

# సాక్ష్యం




## హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

### సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ

### విపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గైర్హాజరు

హైదరాబాద్,ఏప్రిల్ 5(సాక్ష్యం): హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉ ఒడటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉ ంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

### నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు

### నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

న్యూఢిల్లీ,ఏప్రిల్5(సాక్ష్యం): శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉ దయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మిస్సింగ్

### బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్, ఏప్రిల్5(సాక్ష్యం): సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేశ్, ఉమా దంపతులుగా తెలుస్తోంది. వారి ముగ్గురు పిల్లలతోపాటు సంధ్యా అనే మరో కుటుంబ సభ్యురాలు కూడా కనిపించకుండా పోయారు. స్థానిక నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్‌గా మహేష్ పనిచేస్తున్నాడు. గురువారం మహేష్ ఇంటికి సంధ్యా వెళ్లింది. సంధ్యాతో పాటు అదే రోజు బయటకు వెళ్లి మహేష్, భార్య పిల్లలు తిరిగిరాలేదు. ఇంటి యజమాని సమాచారంతో పోలీసులకు మహేష్ బావ భిక్షపతి ఫిర్యాదు చేశాడు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆరుగురు ఆటో బుక్ చేసుకుని బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆరుగురి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పోలీసులు విచారణ చేస్తున్నారు. వీరి మిస్సింగ్ సికింద్రాబాద్‌లో మిస్టరీగా మారింది.

## ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా

న్యూఢిల్లీ,ఏప్రిల్5(సాక్ష్యం): గుట్టుచప్పుడు కాకుండా అమెరికా మాత్రం తన సైనిక కదలికల్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో.. బీ2 బాంబర్‌ను మోహరించింది. అతిపెద్ద సంఖ్యలో బీ2 బాంబర్లను హిందూ మహాసముద్రంలో మోహరించేందుకు పెంటగాన్



ఆదేశాలు జారీ చేసింది. దీంతో డీగో గార్సియా దీవిలో ఉన్న మిలిటరీ బేస్‌కు ఆరు బీ2 బాంబర్ విమానాలను మోహరించారు. ప్లానెట్ ల్యాబ్స్ శాటిలైట్ చిత్రాల ఆధారంగా వాటిని కన్ఫర్మ్ చేశారు. ఇంకా అక్కడ ఉన్న షెల్టర్లు, హ్యాంగర్లలో ఏమైనా బాంబర్లు ఉండి ఉంటాయని అంచనా వేస్తున్నారు. అమెరికా వద్ద మొత్తం 20 బీ2 స్టీల్త్ బాంబర్ల ఉన్నాయి. అత్యంత అత్యాధునిక మిలిటరీ విమానాల్లో ఆరింటిని ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించారు. అంటే తమ వద్ద ఉన్న ఫ్లీట్‌లో 30 శాతం అక్కడే ఉన్నట్లు స్పష్టం అవుతోంది. దీంట్లో చాలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఉన్నట్లు భావిస్తున్నారు. బీ2 బాంబర్లతో పాటు యుద్ధ విమానాలను మోసుకెళ్లే నౌకలను ఇండోపసిఫిక్ ప్రాంతంలో మోహరిస్తున్నారు. రెండు యుద్ధ నౌకలను హిందూ మహాసముద్రంలోకి, ఒకటి దక్షిణ చైనా సీ వద్దకు తీసుకెళ్తున్నారు. యూఎస్ఎస్ కార్ల్ విన్సన్.. మిడిల్ ఈస్ట్‌కు వెళ్తోంది, ఇక యూఎస్ఎస్ హ్యారీ ఎస్ ట్రూమన్.. ఆరేబియా సముద్రం నుంచి ఆపరేట్ చేస్తుంది. ఇక మూడవ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ నిమిట్జ్..దక్షిణ చైనా సముద్రం దిశగా వెళ్లేందుకు పెంటగాన్ ప్లాన్ చేసింది. అకస్మాత్తుగా యుద్ధ నౌకలను ఎందుకు మోహరిస్తుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో రక్షణ వ్యవస్థ బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు పెంటగాన్ తెలిపింది. యెమెన్‌లోని హౌతీ మిలిటెంట్లను టార్గెట్ చేసే ఉద్దేశంతో బీ2 బాంబర్లను అమెరికా మోహరించినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఒక్కొక్క బాంబర్ విమానం సుమారు 40 వేల పౌండ్ల సామర్థ్యం ఉండే పేలోడ్‌ను మోసుకెళ్లగలవు. అయితే యెమెన్ మిలిటెంట్లను తుది ముట్టించేందుకు ఆ బాంబర్లు చాలా ఎక్కువవుతాయని రక్షణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## వక్ఫ్ తరువాత క్రిష్టియన్లు టార్గెట్


మొదటిపేజీ తరువాయి..


నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉ న్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావెద్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా, ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్ కూడా వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

# ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం




మొదటిపేజీ తరువాయి..


బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా



జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉ పన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరిపించిందన్నారు. అలాంటి మజ్లిస్ ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు- పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. అలాంటి వారి వల్ల పస్మంద, షియా, బోరా ముస్లిం సమాజాలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పేదరికం నుంచి బయటపడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న పనులకు సహకరించాల్సింది పోయి ఆ పార్టీలన్ని కలిసి వ్యతిరేకించాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలతో ముస్లిం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ పాస్ చేసిన వక్ఫ్ బిల్లుపై పేద ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదో చారిత్రాత్మకమైన బిల్లన్నారు. తెలంగాణలో 77,538 ఎకరాల వక్ఫ్ భూములు ఉంటే ఇప్పుడు 57 వేల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని అధ్యయనంలో తేలిందని చెప్పుకొచ్చారు. ఎంఐఎం నేతలు వక్ఫ్ ఆస్తులను నోటరీ డాక్యుమెంట్లతో లీజులకు ఇచ్చి దోచుకున్నారనే విషయం సైతం బట్టబయలు అయ్యిందని అన్నారు. నూతన చట్టం అమలైన తర్వాత బడాబాబులు వక్ఫ్ ఆస్తులు ఎలా దోచుకున్నారో తెలుస్తుందని హెచ్చరించారు. ఎంత మంది అడ్డుపడినా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో చరిత్రాత్మక వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిందని ఎంపీ లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.


## బహిరంగ ప్రకటన

న్యాయపరమైన అభిప్రాయము కొరకు శ్రీ బాలారెడ్డి తుమ్మ యొక్క కుమారుడు శ్రీ రాజశేఖర్ రెడ్డి తుమ్మ, హైదరాబాద్ జిల్లా, సైదాబాద్ గ్రామంలో గల, సంతోష్ నగర్ లోని ఇంటి నెం. 17-1-314/3/ఎ పై నిర్మించిన ఎస్.వి గాయత్రి నిలయం అపార్ట్‌మెంట్లోని ఫ్లాట్ నెం. 102, యొక్క విస్తీర్ణం 1044 చదరపు అడుగులు, కొనుగోలు కొరకు ఋణంపొందుటకు, రాజేంద్రనగర్ కు చెందిన దరఖాస్తు కలిగిన దానిని క్యాన్ఫిన్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 10.11.2004 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు, డాక్యుమెంట్ నెం. 3939/2004, (అమ్మినవారు: శ్రీమతి ఎం. గాయత్రి మరియు ఇతరులు, కొన్నవారు: శ్రీమతి ఎల్. సుజిత), (2) 07-11-2009 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు నెం. 4952/2009 (అమ్మినవారు: శ్రీమతి ఎల్. సుజిత, కొన్నవారు: శ్రీమతి సరిత రెడ్డి పోతా), రిజిస్టర్డ్ ఆఫీస్ అజంపురాలో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్లు యొక్క సర్టిఫైడ్ కాపీలు ఉన్నవి. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియ వచ్చినది. డాక్యుమెంట్లను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్
క్యాన్ఫిన్ హోమ్ ఫైనాన్స్ లిమటెడ్
ఇంటి నం. 11-13-194/1/4,
ఫ్లాట్ నెం.5, రోడ్ నం.3, గ్రీన్ హిల్స్ కాలనీ,
కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035
ఫోన్ నం. 6301426732


# శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం


మొదటిపేజీ తరువాయి..


నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉ ండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంథంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు. శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి



వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదీతీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.


## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, జనరేషన్.4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

### డిమాండ్ నోటీసు

ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) నుండి ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/హామీదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో వివిధ డిఫాల్ట్‌లకు పాల్పడ్డారని మేము తెలియజేస్తున్నాము. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేయబడ్డాయి. నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటిపై నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడలేదు మరియు అందువల్ల వారికి పబ్లిక్ నోటీసు ద్వారా దీని గురించి తెలియజేయడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికితేవడం జరిగింది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/గ్యారంటర్ల పేరు | ఎన్‌పిఏ తేదీ 07.09.2024 |
| --- | --- |
| 1. బొంగరాల.సుజాత, W/O B. నారాయణ చారి, వయస్సు సుమారు 46 సంవత్సరాలు, Occ: టింబర్ డిపో అండ్ సా మిల్ బిజినెస్, R/O. H.no : 1-12, ఎదులింగంపల్లి(Vi), R.C.పురం, పటాన్‌చెరు (Mdl), సంగారెడ్డి జిల్లా, పిన్: 502319 ఫోన్: 9989987036. 2. బొంగరాల నారాయణ చారి, S/O B. నర్సింహా చారి, వయస్సు సుమారు 53 సంవత్సరాలు, Occ: స్టీల్ అండ్ వుడెన్ ఫ్యూషన్ బిజినెస్, R/O.H.No : 1-12, ఎదులింగంపల్లి (Vi), R.C.పురం, పటాన్‌చెరు (Md), సంగారెడ్డి జిల్లా, పిన్ : 5032319, ఫోన్: 9502322442, 3. కె.జితేందర్, S/O శ్రీరాములు, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, Occ: ప్లైవుడ్ మరియు హార్డ్‌వేర్ వ్యాపారం, R/O. Hno:1-12, ఎదులింగంపల్లి (Vi), R.C. పురం, పటాన్‌చెరు (Md), సంగారెడ్డి జిల్లా, పిన్: 502319, ఫోన్: 9640441266..... .... రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు | డిమాండ్ నోటీసు తేదీ 19.03.2025<br>బకాయి అమౌంట్ Rs.26,66,363/-<br>లోన్ అమౌంట్ Rs.25,00,000/- |

CDNGRTF2203310002-స్థిరాస్తి వివరణ: మెదక్ జిల్లా, హత్నూర మండలం, దౌల్తాబాద్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 324/^LU1, 324/^I,324/^D, ప్లాట్ నం.57లోని, 200 చదరపు గజాలు మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: 28'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం: 56, తూర్పు: ప్లాట్ నెం: 52, పశ్చిమం: 20'-0" వెడల్పు రోడ్డు.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తించే చోట) ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించమని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేని పక్షంలో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(4) క్రింద మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం స్వాధీనంతో పాటు సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి ఈ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన తన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని దయచేసి గమనించండి.

తేది: 19.03.2025
ప్రదేశం: పటాన్‌చెరు, సంగారెడ్డి (జిల్లా)

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, జనరేషన్.4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

### డిమాండ్ నోటీసు

ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) నుండి ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/హామీదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో వివిధ డిఫాల్ట్‌లకు పాల్పడ్డారని మేము తెలియజేస్తున్నాము. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేయబడ్డాయి. నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటిపై నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడలేదు మరియు అందువల్ల వారికి పబ్లిక్ నోటీసు ద్వారా దీని గురించి తెలియజేయడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికితేవడం జరిగింది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/గ్యారంటర్ల పేరు | ఎన్‌పిఏ తేదీ 07.08.2024 |
| --- | --- |
| 1. ఖమ్రుద్దీన్ డైరీ ఫామ్ ప్రతినిధి దాని ప్రొప్రైటర్ మహమ్మద్ ఖమ్రుద్దీన్, S/O షంషుద్దీన్ , వయస్సు సుమారు 50 సంవత్సరాలు, R/O.సర్వే .నెం.25 A, అన్నారం ఎయిర్ ఫోర్స్ అకాడమీ ఎదురుగా, అన్నారం(Vi), జిన్నారం(Md), సంగారెడ్డి జిల్లా, పిన్ : 502313, ఫోన్: 9502964853. 2. మహ్మద్ ఖమ్రుద్దీన్, S/O షంషుద్దీన్, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, Occ:డైరీ ఫాం బిజినెస్ R/O.Hno:4-98, అన్నారం(Vi), జిన్నారం(Md), సంగారెడ్డి జిల్లా, పిన్: 502313 ఫోన్: 9502964853. 3. వసీమా బేగం, W/O మొహమ్మద్ ఖమ్రుద్దీన్, వయస్సు సుమారు 48 సంవత్సరాలు, Occ: గృహిణి, R/O.Hno : 4-98, అన్నారం(Vi), జిన్నారం(Md), సంగారెడ్డి జిల్లా, పిన్: 502313, ఫోన్: 6303253502. 4.మహ్మద్.ఆషామ్, S/O మొహమ్మద్ ఖమ్రుద్దీన్, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, Occ: డైరీ ఫామ్ వ్యాపారం, R/O.Hno:4-98, అన్నారం(Vi), జిన్నారం(Md), సంగారెడ్డి జిల్లా, పిన్:502313, ఫోన్: 93814 89805. 5.మహాదేవ, S/O మల్లేష్, వయస్సు సుమారు 44 సంవత్సరాలు, Occ: బేకరీ వ్యాపారం, R/O. Hno: : 5-44, అన్నారం(VI), జిన్నారం (Md), సంగారెడ్డి జిల్లా, పిన్: 502313, ఫోన్: 7893258695... . ......... రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/గ్యారంటర్లు/చట్టపరమైన వారసులు. | డిమాండ్ నోటీసు తేదీ 19.03.2025<br>బకాయి అమౌంట్ Rs.14,56,542/-<br>లోన్ అమౌంట్ Rs.20,00,000/- |

BLNGRTF2105070005- స్థిర ఆస్తి వివరణ: ఐటెమ్ నెం.I (హెచ్.నం.5-75): అన్నారం గ్రామం & గ్రామ పంచాయతీ, జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద ఇం.నం.5-75లోని 55 చదరపు గజాలలోని ల్యాండ్ మరియు బిల్డింగ్ యొక్క మొత్తం భూభాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: మంచెనపల్లి సత్తయ్య ఇల్లు దక్షిణం: కాటేపల్లి వెంకటేశం ఇల్లు, తూర్పు: మెదక్ హైదరాబాద్ రోడ్, పశ్చిమం: మంచెనపల్లి సత్తయ్య ఓపెన్ ప్లేస్.
ఐటెమ్ నెం.II (హెచ్.నం.5-76): సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, అన్నారం గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఇం.నం.5-76/1లోని 35 చ.గజాలలోని ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 315 చ.అ., ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మొదటి అంతస్తు 315 చ.అ. మరియు ఏసిసి ప్లింత్ ఏరియా రెండవ అంతస్తు 315 చ.అ. ల్యాండ్ మరియు బిల్డింగ్ యొక్క మొత్తం భూభాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది: ఉత్తరం: మిగిలిన ఇంటి భాగం, దక్షిణం: కె. వెంకటేష్ ఓపెన్ ప్లాట్, తూర్పు: ఖమ్రుద్దీన్ (వెండీ) ఇల్లు, పశ్చిమం: గ్రామ పంచాయతీ రోడ్డు.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తించే చోట) ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించమని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేని పక్షంలో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(4) క్రింద మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం స్వాధీనంతో పాటు సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి ఈ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన తన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని దయచేసి గమనించండి.

తేది: 19.03.2025
ప్రదేశం: జిన్నారం (మం), సంగారెడ్డి (జిల్లా)

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్ష్యం



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట ఏప్రిల్ 5 ( సాక్ష్యం న్యూస్ ) :
అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. శనివారం నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని




పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

# రేషన్ షాపుల వద్ద మోదీ ఫొటో పెట్టాల్సిందే

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కచ్చితంగా ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా



అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ దుకాణాలను బీజెపీ వరంగల్ జిల్లా శాఖ అద్వర్యంలో శనివారం సందర్శించారు.
బియ్యం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమేనంటూ రేషన్ లబ్ధిదారులకు వివరించారు. షాపుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చూసి, ప్రధాని మోదీ చిత్రపటం ఏర్పాటు చేయకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్రానికి అనకూలంగా నినాదాలు చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ రేషన్‌కార్డు లబ్ధిదారుడికి కేంద్రం బియ్యం సరఫరా చేస్తోందన్నారు. కార్డులోని ప్రతీ సభ్యుడికి కేంద్రం ఐదు కిలోలు ఇస్తే రాష్ట్రం కేవలం ఒక్క కిలో జతచేసి ఆరు కిలోలు ఇస్తోందని వెల్లడించారు. ఒక్కకిలో ఇచ్చినందుకే రాష్ట్రం ప్రభుత్వం తమ ఫొటోలు పెట్టుకుంటే, సింహభాగంగా ఇస్తున్న కేంద్రం ప్రభుత్వం ఫొటో ఎందుకు పెట్టరని ప్రశ్నించారు. ఇదెక్కడి న్యాయం అంటూ మండిపడ్డారు. సొమ్మొకడిది సోకొకడిదిలా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యానికి ఇంతగా హంగులు ఆర్భాటాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతీ రేషన్ లబ్ధిదారుడికి న్యాయం జరగాలనే వన్ నేషన్ వన్ రేషన్ విధానాన్ని మోదీ తీసుకురావడంతో సత్ఫలితాలు వస్తున్నాయని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా మోదీ చిత్రపటాలను రేషన్ దుకాణాల వద్ద ఏర్పాటు చేయకుంటూ బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.
బీఆర్‌ఎస్‌లానే కాంగ్రెస్ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని రవికుమార్ ఆరోపించారు. కేంద్రం లబ్ధిదారులకు బియ్యం ఇస్తున్నా అంతా తామే ఇస్తున్నామని, కేంద్రం ప్రస్తావన కూడా తీసుకురావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్‌ఎస్ , నేడు కాంగ్రెస్ ప్రజల్ని తప్పుతోవ పట్టిస్తున్నాయని రవికుమార్ ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని, బీఆర్‌ఎస్‌కు కర్రుకాల్చి వాత పెట్టినట్టు కాంగ్రెస్ కూడా పెడతారన్నారు. ఆరు గ్యారెంటీలు ఏమాయే , కాంగ్రెస్‌కు పాలించడం చేతకావడం లేదని, గొప్పలు చెప్పిన ఆరు గ్యారెంటీల హామీలు ఏమాయే అంటూ రవికుమార్ నిలదీశారు. 15నెలలు దాటినా ఇంకా దాటవేత ధోరణ ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. హైడ్రా , హైదరాబాద్ యూనివర్సిటీ భూములు లాక్కోవాలని చూడడం ఇందుకు నిదర్శనమన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్

- టేక్మాల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు : నిమ్మ రమేష్
- మెదక్ జిల్లా మైనారిటీ చైర్మన్ :షైక్ మజాహార్

టేక్మాల్, (సాక్ష్యం న్యూస్ ):
భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు.మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ



రమేష్ మాట్లాడుతూ..ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ చైర్మన్ మజర్ మాట్లాడుతూ... బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పాపయ్య, కిషోర్, మహేష్ రెడ్డి, సర్వాణి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో



విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ,మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:





జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి గారు జనగామ వ్యవసాయ మార్కెట్ చెర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గారు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు బాలరాజు గారు, పాల్గొని సన్నబియ్యం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు దండెబోయిన ధర్మేందర్ జనగామ మండల సోషల్ మీడియా మహేష్ ముదిరాజ్ గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలోని పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 118 వ జయంతి సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా



రాజేశ్వర్ రెడ్డి శనివారం రోజున దేశమాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లుఅర్పించారు.అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిగుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక మానవత్వం కోసం జీవితకాలంపోరాడినమహనీయుడు బాబు జగ్జీవన్ రామ్... దేశ స్వాతంత్ర సమరయోధుడు.సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.పేదలు, శ్రామికులు, సామాన్యులు అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది.ప్రతి ఒక్కరూ బాబుజగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలనిఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# బాబు జగ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

బొల్లారం ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్)
మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని యాదమ్మ నగర్లో, బాబు జగ్జీవన్ రామ్ 118 వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. యాదమ్మ నగర్ అమ్మవారి ఆలయం వద్ద స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటి, బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏం.బి.సి. డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెంకట్ స్వామి, మధు, సుధాకర్, శివ బి.ఆర్.ఎస్ నాయకులు అనిల్ కిషోర్ , విజయ్, శేఖర్, సురేష్, రాము, రాజు నాయక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయంలో సప్తమ బ్రహ్మోత్సవాలు

నర్సంపేట ఏప్రిల్ 5 ( సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో శనివారం రెండవ రోజు సప్తమ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద బ్రాహ్మణ యాగ్నికులు సంపన్ముడుంబై రామానుజాచార్యులు , శ్రీకరచార్యులుఆలయ ప్రధానార్చకులు కోటేశ్వర శర్మ నాగతేజ శర్మ రవితేజ శర్మ అయ్యగారులచే మంటప ఆరాధన , మూర్తి కుంభ ఆరాధన , మూల మూర్తులకు , ఉత్సవ మూర్తులకు 108 కళశములతో జలాభిషేకములు , పంచామృత అభిషేకము ,శ్రీ సుదర్శన నారసింహ స్వామి హెూమం (మంచి ఆరోగ్యం కొరకు) మూల మంత్ర హవనం ,పూర్ణాహుతి , బలిహరణం, ఆరగింపు , మంగళశాననం, తీర్థ ప్రసాద గోష్ఠి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదివారం శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆలయ నిర్వహకులు



తెలిపారు. ఈకార్యక్రమంలో దుగ్యాల పాపారావు పద్మ , తక్కలపెల్లి బాబురావు శ్రీదేవి , ఎర్రబెల్లి శ్రీనివాస రావు మాధవి , ఎర్రబెల్లి బలరాంరావు మమత , పొద్దుటూరి వాసుదేవ్ రమ , పిండి కుమార్ మాచర్ల కొమ్మాలు , కందిక యాకయ్య , నారాయణ రావు , కొమ్మాలు సత్యనారాయణరావు , క్రిష్ణారావు , సోమయ్య , వేణుగోపాల్ రావు , పులి నర్సయ్య , వనమాల సురేష్ , అనూష ప్రసాద్ ,దాత్రి భక్తులు పాల్గొన్నారు.

# నాణ్యత రహిత వస్తువులను విక్రయిస్తున్న ఎస్ ఆర్ ఆర్ మార్ట్ యాజమాన్యం

నారాయణఖేడ్,ఏప్రిల్ 5(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపాలిటీ, రాయిపల్లి రోడ్డులో పంచగామా కమాన్ వద్ద గల ఎస్ ఆర్ ఆర్ మార్ట్ లో నాణ్యత రహిత,పురుగులతో కూడిన వస్తువులను విక్రయిస్తున్నారు.ఖేడ్ పట్టణానికి చెందిన పుండరీకం అనే వ్యక్తి శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మార్టుకు వెళ్లి ఇడ్లీ రవ్వ కొనుగోలు చెయ్యగా అందులో జాలి కట్టిన ప్రమాదకరమైన తెల్లపురుగులు కనిపించాయి.ఈ విషయం మార్ట్ యాజమాన్యంతో మాట్లాడగా పొరపాటున వచ్చాయని చిన్న సారీ మాత్రమే చెప్పారు.పొరపాటున పిల్లలు,పెద్దలు ఇటువంటి రవ్వతో చేసిన ఇడ్లీలను తింటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మార్టులోని ఇడ్లీ రవ్వలో పురుగులు వచ్చిన విషయం స్థానిక మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తో చరవాణిలో సంప్రదించగా మార్టును తనిఖీ చేసే అధికారం మాకు లేదని,ఫుడ్ ఇన్స్పెక్టర్ కు సమాచారం




ఇవ్వాలని ఉచిత సలహాలు ఇచ్చారు.జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ను చరవాణిలో సంప్రదించగా ఫోటోలు, వీడియోలు మరియు లొకేషన్ ను పంపించమని సలహాలు ఇచ్చారు.ఎస్ ఆర్ ఆర్ మార్టులో గతంలో కూడ ఇలాంటి సమస్యలు అనేకం వచ్చాయి. అధికారులకు పిర్యాదు చేసిన ఏ శాఖ అధికారి కూడ స్పందించకపోవడం విశేషం.జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఏనాడు కూడ నారాయణఖేడ్ వచ్చి ఏ ఒక్క దుకాణం కూడ తనిఖీ చేయలేరు.అధికారుల తనిఖీలు లేకపోవడంతో ఇలాంటి వ్యాపారులు ఆడింది ఆటగా,పాడింది పాటగా సాగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి నోచుకుని బతుకమ్మ కుంట

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ పట్టణంలో ఉన్నటువంటి బతుకమ్మ కుంట మురికి నీరుతో, దుర్వాసనతో పాములతో కోతులతో ఆకతాయిలా అసాంఘిక కార్యకలాపాలతో బతుకమ్మ కుంట వాకర్స్ మరియు పర్యాటకులు ఇబ్బందులు పాడుతున్నారు పట్టించుకోని అధికారులు అభివృద్ధి చేయకుంటే నిరాహారదీక్షచేస్తాం పిట్టలసు రేషవాకర్స్



అసోసియేషన్ప్రధానకార్యదర్శిప్లాకార్డ్సుర్డులతోనిరసనతెలిపినవార్స్అసోసియేన్లట్లో ఉన్నటువంటి బతుకమ్మ కుంట ప్రతిరోజు ఎంతోమంది వ్యాయామం చేయడానికి మరియు క్రీడల్లో పాల్గొనడానికి యోగాచేయడానికి మరియు పర్యాటకులు విశ్రాంతి తీసుకోవడానికి ఎంతో మంది వస్తుంటారు మీరు ఎన్నో ఇబ్బందులుఎదుర్కొంటున్నారుముఖ్యంగావిపరీతమైన కోతులద్వారా పాములద్వారా అసాంఘిక కార్యకలాపాలవలనకుంటలో నీరు ఎండిపోవడం వలన దుర్వాసన ఎక్కువగా రావటం వలనసాయంకాలం వేలవిద్యులైట్లుసరిగా వెలగకపోనఇల ాఅనేకరకాలుగాఇబ్బందులకుగురి అవుతున్నారు. ఇదికేవలం అధికారుల నిర్లక్ష్యంవలెననిమరిముఖ్యంగా కొంతమంది నాయకులు వారి పేర్లు పెట్టుకోవడం లో ఉన్న శ్రద్ధ అభివృద్ధి కొరకు మాత్రం మాట్లాడారు అని అన్నారు. అంతేకాకుండారోజుకుసుమారుగా 500కుపైమరియు చిన్నపిల్లలుమరియుగర్భిణిస్త్రీలు వృద్ధులపర్యాలుమేధావులు విశ్రాంతికులుఇలారోజుకు 2000పైగా బతుకమ్మకుంటకువస్తున్నారు వీరందరి బాధ్యత పూర్తిగా ప్రభుత్వం మరియు అధికారుల పైన ఉందనిగుర్తు చేస్తామన్నారు. వెంటనే స్పందించకపోతే రానున్నరోజుల్లో వాకర్స్అసోసియేషన్ఆ ధ్వర్యంలోనిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తుంగ కౌశిక్ వెంపటి అజయ్ దినేష్ ఈశ్వర్ సాయి అర్జున్ వినయ్ అభినవ్ శ్రీకాంత్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్)

బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను అల్వాల్ భూదేవి నగర్ లో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంటు ఇన్చార్జి మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం.ఏ ఫహీమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల వద్దకు



వెళ్ళి వారికి వివరించడం కోసం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అల్వాల్ లోని మూడు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెంకటాపురం డివిజన్ లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పాలన లో అందుతున్న పతకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ చంద్రశేఖర్ , నిమ్మ అశోక్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వీనస్ మేరీ, గాయత్రి, శశికల, పద్మ, రమ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండువగా.. మండపారాధన

### కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 5):

లక్ష్మి,పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని పల్లకీ లో విగ్రహాల ఊరేగింపు శనివారం ఈశ్వరాలయం ముందు నుండి పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కనుల పండుగ సాగింది.పాపన్నపేట లోని పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట ఉత్సవాలు మెదటి రోజు వైభవంగా



జరిగాయి.వేద బ్రహ్మణులు విశ్వనాథం శర్మ,శ్రీనివాస్ శర్మ,రాము శర్మ,అనంత శర్మ,హరిశర్మ లు గణపతి పూజ,మండపారాధన, యాగశాల ప్రవేశం, జలధివాసం, బింబశుద్ధి, హెూమం,ప్రదోష పూజ నిర్వహించారు.పొతేదార్ మల్లన్న సోదరులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా గ్రామ యూత్ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం జరగనుంది.సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం,ధ్వజ శిఖర ప్రతిష్ఠ,యంత్ర ప్రతిష్ట ఉత్సవానికి రంగంపేట పిఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఈ పూజ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.భక్తుల రద్దీకి తగు ఏర్పాట్లు చేశామన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలైన గ్రామపంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి

### ప్రమాదానికి కారణమైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం మేకల గట్టు గ్రామంలో ప్రమాదవశాత్తు



విద్యుత్ ఘాతుకానికి గురై స్తంభం పై నుండి కింద పడి తీవ్రంగా గాయపడిన గ్రామపంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు పంచాయతీరాజ్ శాఖ నుండి ప్రభుత్వం బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %ఉ% వర్కర్స్ యూనియన్ (సిఐటియు )జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సిహెచ్ మల్లాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ మేకల గట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒత్తిడి మేరకు గత మూడు రోజుల నుండి గ్రామంలో పంచాయతీ కార్మికులు వీధిలైట్లు వేస్తున్నారని వేల్పుల నాగరాజు అనే వ్యక్తి గతంలో కారోబారని మల్టీపర్పస్ వర్కర్ విధానం పేరుతో అన్ని పనులు అందరు చేయాలని కార్మికులను ఒత్తిడి చేయడం ఫలితంగా విద్యుత్ స్తంభానికి వీధిలైట్లు వేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడడం దారుణమని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని తీవ్రంగా మండిపడ్డారు ట్రాక్టర్ నడపరాని వాళ్ళ తోటి ట్రాక్టర్ నడిపించడం కరెంటు గురించి తెలవని వాళ్లతోటి కరెంట్ పని చేయించడం ఫలితంగా పంచాయతీ కార్మికుల ప్రాణాలు గాలిలో దీపములుగా మారాయని వెంటనే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేకల గట్టు కారోబార్ వేల్పుల నాగరాజు విద్యుత్ ప్రమాదానికి కారణమైన సంబంధిత పంచాయతీ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు బి బాల నరసయ్య పగిడిపల్లి మల్లేష్ ఉమ్మగొని రాజేష్ బి సత్యనారాయణ కొయ్యడ బిక్షపతి ఎన్ రాజు తూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేటి యువతకు స్ఫూర్తి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా



నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ తెలిపినారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఈ వర్గాల సంక్షేమానికి నిరంతరము పాటుపడిన వ్యక్తి ,మొదటి ఉప ప్రధానమంత్రిగా సేవలను అందించిన వ్యక్తి, వ్యవసాయ, రైల్వే, కార్మిక ,రక్షణ శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప పార్లమెంటేరియన్ అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపినారు. ప్రధానంగా రక్షణ శాఖ మంత్రిగా 1971లో భారతదేశముతో జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో తాను ప్రధాన పాత్రను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఇతడు సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు, నిరంతరము పోరాడి కుల రహిత సమాజాన్ని నిర్మించుటకు నిరంతరము పాటుపడినరని, అతని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు. యువత సామాజిక మాధ్యమాలకు లోను కాకుండా లక్ష్యాలను నిర్ణయించుకొని ముందుకు సాగాలని దేశంలో బాబు జగ్జీవన్ రామ్ వంటి వ్యక్తుల ఆదర్శాలను పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలని అప్పుడే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు రావడమే కాకుండా సమసమాజ నిర్మాణం కూడా సాధ్యమవుతుందని తెలిపినారు. 1935లో అంటరానివారి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. ప్రజలతో బాపూజీ గా పిలవబడిన బాబు జగ్జీవన్ రామ్ జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయస్కుడిగా మంత్రి పదవిని అతిష్ఠించడమే కాక, 1975లో జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చిన తర్వాతికాలములో జనతా పార్టీలో చేరి ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంఘసంస్కర్తగా అనేక సంస్థలను స్థాపించిన వ్యక్తి సమసమాజ నిర్మాణానికి నిరంతరము కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తో పాటు ఎన్సిసి క్యాడెట్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ కు ఘన సన్మానం

నర్సంపేట ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ ఇండియన్ ఆర్మీలో 24



సంవత్సరాలు విజయవంతంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన కుందేనపెల్లి బిక్షమయ్య - రాధమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు కుందేనపెల్లి రమేష్. భారతదేశానికి సేవ చేయడం కోసం మొదటి ప్రయత్నంలోనే ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో 2001 మార్చి 20న ఆర్మీలో చేరారు. 2001 - 2025 ( 9 రాపిడ్ ఇంజనీర్ రెజిమెంట్ ) బెంగళూరు కర్ణాటక రాష్ట్రంలో 2001- 2003, జమ్మూ కాశ్మీర్ 2003- 2006, అరుణాచల్ ప్రదేశ్ 2006- 2009, మణిపూర్ 2009- 2012, అలహాబాద్ ఉత్తరప్రదేశ్ 2012- 2017 , బెంగళూర్ కర్ణాటక 2017- 2021, మీరట్ ఉత్తరప్రదేశ్ 2021- 2025, హెడ్ క్వార్టర్స్ మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ అండ్ సెంటర్ బెంగళూర్, కర్ణాటక రాష్ట్రంలో తేదీ 2025 మార్చి 31 రోజున రిటైర్డ్ అవ్వడం జరిగింది. 24 సంవత్సరాలు ఇండియన్ ఆర్మీలో వివిధ హెూదాలలో సేవ చేసి పదవి విరమణ పొంది తన సొంత గ్రామమైన రాగంపేట గ్రామ యువత రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమారులు జయఆనంద్, రవీంద్ర ఉన్నారు. రాగంపేట గ్రామ పెద్ద సిరిపోతుల వీరస్వామి మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో చేరి 24 సంవత్సరాల సేవ చేయడం అభినందనీయం అన్నారు. భైరబోయిన ఐలేష్ మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో మొట్ట మొదటి సారీ ఇండియన్ ఆర్మీలో చేరిన వ్యక్తి, గ్రామ యువత ఆదర్శంగా తీసుకొని ఎంత మంది పోలీస్ శాఖలో చేరడం జరిగింది. రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ మాట్లాడుతూ ఆర్మీ అగ్నివీర్, పోలీస్ రిక్రూట్మెంట్ కోసం ప్రిపేర్ అవుతున్న యువతకు సలహాలు సూచనలు అందిస్తాను అని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగంపేట గ్రామస్తులు సిరిపోతుల వీరస్వామి , భైరబోయిన ఐలేష్ , కందిమల్ల బిక్షపతి , కన్నె నరేష్ , గద్దం అనిల్ , భూక్య దేవేందర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తదితరులు పాల్గొన్నారు.

# పల్లా పనితీరు భేష్

## ఎమ్మెల్యే ల పనితీరు పై స్వచ్ఛంద సంస్థ సర్వే

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామజిల్లా119నియోజకవర్గాల్లోజనగామకుగౌరవస్థానం.తెలంగాణ వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో, జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి 6వ స్థానాన్ని పొందారు. ఈ ర్యాంకింగ్ ఆయన ప్రజా సేవకు ప్రజలిచ్చిన అద్భుతమైన గుర్తింపుగా నిలిచింది. అభివృద్ధి పనులు, ప్రజలతో సన్నిహిత సంబంధాలు, సమస్యల పరిష్కారంలో చూపిన చురుకుదనాన్ని ఈ ర్యాంకింగ్ ప్రతిబింబిస్తుంది.ప్రజలు ఈ ఫలితాన్ని ఆనందంగా స్వీకరిస్తూ, “పల్లా గారి నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది” అంటూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : ఆర్మూర్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 116వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పైడి సుచరిత రెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రాం స్వతంత్ర సమరయోధులు, భారతదేశ ఉప ప్రధానమంత్రి గా అనేక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించిన నాయకు అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కై పోరాడిన యోధుడు, సామాజిక సమానత్వం కోసం





పోరాడిన వ్యక్తి, నేటితరం యువత ఆయననుఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో బాబు జగ్జీవన్ రాం దళిత,పీడిత వర్గాల కోసం పనిచేస్తున్నారని రాబోయే కాలంలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా దళిత,పీడిత వర్గాల నాయకులు ఉండాలని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఆనాడు ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేని వారు గొప్పగా పనిచేస్తున్నారని భావించి అప్పటి కాబినెట్ నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించి ఎలా తొలగించ రో అలాగే బాబు జగ్జీవన్ రాం ను కూడా క్యాబినెట్ నుంచి తొలగించి అవమానించారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని అనుసరించకుండా అవమాన పరుస్తున్నారు అని ఆరోపించారు. వక్ఫ్ బోర్డ్ కు వ్యతిరేకంగా ఓటు వేసి రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పై ఏసిపికి ఫిర్యాదు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగరి జీవన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్



రెడ్డి సూచన మేరకు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై అనుచిత వాక్యాలు చేసినందుకు కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై శనివారం ఆర్మూర్ఏసిపి కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి కేసీఆర్ పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గు చెట్టు అన్నారు. ఈవాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొవలని లేకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమంలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్వజమాజ్ అధ్యక్షులు సుంకరి రవి, సీనియర్ నాయకులు దొండి శ్యామ్ మీర శ్రావణ్, యువజన విభాగం అధ్యక్షుడు గుంజల పృథ్వీరాజ్, మండల యువజన అధ్యక్షులు అగు క్రాంతి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:

శివంపేట మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సోంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మరియు శివంపేటమండలంలోని వివిధ గ్రామాల తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.





# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

**రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం**

**విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు**

**ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**

అమరావతి,ఏప్రిల్5(సాక్ష్యం): మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉ న్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉ ఒడటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం.
స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.



## రామరాజ్యం సుభిక్షంగా సాగింది

### ధర్మాచారణలో రాముడే ముందున్నారు

ఒంటిమిట్ట,ఏప్రిల్20(సాక్ష్యం): శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటు న్నామంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామాయంణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉ ఒడాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని



లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొం టుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉ పయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉ ంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.

## రోజాను అరెస్ట్ చేయాలంటే వారెంట్ ఉండాలి

### దమ్ము కాదని అంటూ రవినాయుడు సెటైర్లు

విజయవాడ,ఏప్రిల్5(సాక్ష్యం): రోజాను అరెస్ట్ చేయాలంటే వారంట్ ఉండాలి కానీ..దమ్ము కాదని శాప్ ఛైర్మన్ రవినాయుడు మాజీ మంత్రి రోజాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రవినాయుడు మాట్లాడుతూ.. రోజాను అరెస్ట్ చేయడానికి దమ్ము అవసరం లేదు.. వారెంట్ ఉంటే చాలు అని తెలిపారు. రోజా అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది.. రోజా జైలుకు వెళ్ళడం గ్యారంటీ-.. నిరుపేదల క్రీడాకారులకు చెందిన 119కోట్లను రోజా దోచేశారు.. రోజా నోటి దూల వల్లే వైసిపికి 11సీట్లు వచ్చాయి.. చంద్రబాబును ఏకవచనంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు.. చెన్నైలో తిరిగే రోజాకు ఏపీలో జరిగే అభివృద్ధి, సంక్షేమం గురించి ఏం తెలుస్తుందని అన్నారు. తిరుపతిలో వైసిపి నేతలు పగటివేషగాళ్ళలాగా తయారయ్యారు. విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్న విషయం భూమన అభినయరెడ్డికి తెలియకపోవడం విడ్డూరం. విద్యుత్ ఛార్జీలపై బహిరంగ చర్చకు అభినయరెడ్డి సిద్ధమా..? భూమన అభినయరెడ్డికి కనీస పరిజ్ఞానం కూడా లేదు.. టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో అసలు పాత్రధారి భూమన అభినయరెడ్డి అని విమర్శించారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

### ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు

అమరావతి, ఏప్రిల్5(సాక్ష్యం): సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని



ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉ ఒడకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉ ఒడకూడదని తెలిపారు.

## పీఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

**టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు**

**ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు**

అమరావతి, ఏప్రిల్5(సాక్ష్యం): పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

## మహిళల స్టాళ్లను పరిశీలించిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్5(సాక్ష్యం): బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో - ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ - ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## ప్రజల మనస్సులు గెలుచుకున్న జగ్జీవన్‌రామ్ : పురందేశ్వరీ

అమరావతి, ఏప్రిల్5(సాక్ష్యం): ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చిచెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో



ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు.కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. 1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల భారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్ప.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు. ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉ ఒదని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం!

### పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామిరెడ్డి!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:
శివంపేట్ మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి, దంతాన్ పల్లి, గుండ్లపల్లి



గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేయడం చేశారు. అనంతరం పిఏస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్స్, నాయకులు, యువకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలి దళిత మాజీ ఉప ప్రధానికి జయంతి వేడుకలు..

### తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్,సహాయ కార్యదర్శి చిలుక గంగారం

నారాయణఖేడ్ ఏప్రిల్ 5( సాక్ష్యం న్యూస్ )
సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన,తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్



కుమార్,సహాయ కార్యదర్శి చిలక గంగారం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయన దళిత వర్గాల అభివృద్ధి మార్గ నిర్దేశకులు బాబు జగ్జీవన్ రామ్ మొట్టమొదటి దళిత నాయకుడు అని అన్నారు.ఆయన స్వాతంత్ర సమరయోధుడు. సామాజిక న్యాయ పోరాట యోధుడు అణగారిన వర్గాల ఆశాదీపం విశిష్ట పార్లమెంటేరియన్,నిజమైన ప్రజాస్వామ్యవాది.దళిత తొలి ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన కొన్ని పదవులు చేశారు.దేశ తొలి దళిత ఉప ప్రధానిగా చేశారు.ఆ తర్వాత దేశ తొలి కార్మిక శాఖ మంత్రి అతి చిన్న వయసుకుడు.50 ఏళ్ళు పార్లమెంట్ సభ్యునిగా 30 ఏళ్ల దేశ మినిస్టర్ గా చేసిన గొప్ప దేశ భక్తుడు.ఆ తర్వాత రక్షణ శాఖ మంత్రి పాకిస్తానైప్ప యుద్ధంలో దేశాన్ని గెలిపించాడు.వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని తెచ్చి దేశ ప్రజలందరికీ ఆహారం పెట్టాడు.రవాణా రైల్వే కమ్యూనికేషన్ మంత్రిగా ఎన్నో సంస్కరణాలు తీసుకొచ్చారు.దేశ ప్రజలకు సేవ చేయడంలో నిత్యం తలపించి ప్రపంచ రికార్డు నెలకొల్పారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల యాదయ్య,మిర్చి మైబు వల్మూర్.రాజు,గైని.రాములు,ఎర్రోళ్ల డేవిడ్,అనూక్,మేత్రి.రాజు,ఎర్రోళ్ల రాజు,రాజశేఖర్,చిన్న సాయిలు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివంపేటలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవ వేడుక.!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలోసీతారామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవ వేడుక జరుగుతుందని ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. కళ్యాణ మహొత్సవ కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణ మహొత్సవం జరుగుతుంది .కావున గ్రామ ప్రజలు మరియు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని తిలకించి, ప్రసాదాలు స్వీకరించి శ్రీ కోదండ రామస్వామి ఆశీస్సులు పొందాలని కోదండ రామస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## అణగారిన కులాల గొంతుక బాబు జగ్జీవన్‌రామ్

### ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 5, (సాక్ష్యం న్యూస్ ) :
దేశంలోని అణగారిన కులాల గొంతుక బాబు జగ్జీవన్‌రామ్ అని ఆమ్



ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. దళితోద్యమ నేత, సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఆయన విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర నేతలు డాక్టర్.లక్ష్య నాయుడు, రాకేష్ రెడ్డి, అజీమ్ బేగ్, శహబాజ్, ఎస్ఎన్.రెడ్డి, మోనికా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. 1935లో బాబు జగ్జీవన్‌రామ్ ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఏర్పాటులో చాలా ముఖ్యమైన పాత్ర పోషించి, అణగారిన ప్రజలకు, సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేసారు. భారత పార్లమెంట్‌లో సామాజిక న్యాయ సూత్రాలను బలంగా నొక్కి చెప్పారని తెలిపారు. సామాజిక అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన యుద్ధాన్ని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు.

## బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మలుగు ప్రతినిధి ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్)
భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు



జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహొత్సవాలు శనివారం చిటమట రఘు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోహరిత విప్లవం, భారతవ్యవసాయాన్నిఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నామా కరం చందు గాంధీ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రియాజ్, జిల్లా యూత్ కార్యదర్శి.గౌస్,మండల నాయకులు గంపల శివకుమార్, మాజీ , తాజా సర్పంచ్ పాలక చిన్నన, మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్ టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి, లక్కీ, యూత్ నాయకులు రతన్, కుమార్,పడిదల హనుమంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05(సాక్ష్యం న్యూస్)
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్





హెరిటేజ్ సైట్ రామప్ప ను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నది
ఆ సందర్భంగా పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ గారు మరియు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మరియు పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గారు మరియు జిల్లా అధికారులు తో మిస్ వరల్డ్ బృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి మరియు సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు కలెక్టర్ గారు మరియు పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు దీని తర్వాత మళ్లీ హైదరాబాదులో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనలైజ్ చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

### గిరిజనులు అమాయక రైతులు.. అధికారులు అలసత్వం వహించదు

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్)
పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు





వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం

### మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం: గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్):
భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహొత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన




గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోహరిత విప్లవం, భారతవ్యవసాయాన్నిఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ పై సెమినార్ ..

హైదరాబాద్(సాక్ష్యం):
హైదరాబాద్ బాచుపల్లి లోని విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (VJIM)లో "మొదటి ప్రయత్నం లో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా – UPSC మాస్టర్ క్లాస్" సెమినార్ ను విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ సెమినార్ ని Vings మీడియా మరియు G5 మీడియా గ్రూప్ సంయుక్తంగా, 21st సెంచరీ IAS అకాడమీ సహకారంతో నిర్వహించారు.




21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ మరియు డైరెక్టర్ డా. భావని శంకర్ విద్యార్థులతో మాట్లాడుతూ ,యూపీఎస్సీ పరీక్ష లో ఉత్తీర్ణులు అవటానికి చుట్టూ ఉన్న అపోహలను తొలగిస్తూ, సాధారణ డిగ్రీ మరియు పీజీ చదివిన విద్యార్థులు కూడా ఇందులో ఉత్తీర్ణులు అవుతారు అని చెప్పారు.
UPSC ప్రశ్నలు చాలా వరకి పాఠశాలలో నేర్పించిన ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఉంటాయని, మరియు సివిల్ సర్వీసెస్ ని సామాజిక మార్పు తీసుకురా వడానికి ఒక అవకాశం గా చూడమని అభ్యర్థులకు ఆయన సూచన చేశారు.
VJIM డైరెక్టర్ ప్రొ. డా. భారత భూషణ సింగ్ మాట్లాడుతూ హైదరాబాద్ ను ఒక ప్రముఖ UPSC కోచింగ్ హబ్ గా గుర్తించి, డిల్లీ ఆధిపత్యాన్ని తగ్గించినట్టు తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి సెమినార్ లను సద్వినియోగం చేసుకుని, సివిల్ సర్వీసెస్ లో కెరీర్ సాధనకు ధైర్యంగా ఆసక్తి చూపమని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో VJIM అకాడమిక్ డీన్ డా. డి. రవినాథ్, అకాడమిక్స్ హెడ్ డా. ఎన్. పద్మజ, మరియు PRO శ్రీ కె. గోపాల్ రెడ్డి పాల్గన్నారు.

## జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్):
ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు. ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు యందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకు పతి మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించడం జరిగింది . అనంతరము కళాశాల కార్యాలయ సిబ్బంది కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు



నివాళులు అర్పించడం జరిగింది . అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ జగదీష్ సూపర్డెంట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు . వారు స్వాతంత్ర్య సమరయోధులనిఅలాగే దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు . సమానత్వం కొరకు ,దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు ,విశిష్ట సేవలు అందించారనీ తెలిపారు . ఈ సందర్భంగా తెలిపారు . అనంతరము డాక్టర్ లకుపతి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు .దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు . జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని ,ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు గననీయంగా కృషి చేశారని తెలిపారు .ఆయన చూపిన మార్గంలో మనము నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారుతెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మరియు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 5 (సాక్ష్యం న్యూస్)
మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. లబ్ధిదారుల వివరములు సి ఎచ్.రమేష్ 17500/- మాచర్ల చంద్రయ్య 26500/- ఆకుల మల్లమ్మ 30000/- గడ్డం సాత్విక్ 45000/- కొత్తపల్లి పుల్లమ్మ 21000/- గల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్ని సత్యం, %రాజు% డైరెక్టర్ వంగపండ్ల రవి,ఎండీ సలీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు,కొండాయి మహేష్, వికాస్,వావిలాల సుదర్శన్, భరత్,సర్దార్ పాషా, కొండాయి రమేష్, ఆలం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లుట్ల గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు!!

సాక్ష్యం న్యూస్,శివంపేట:
శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి



మరియు గ్రామ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు చింత స్వామి మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సన్న బియ్యం సంబరాలు చరిత్రలో నిలిచిపోయే పథకం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో షాప్ నెంబర్ 19 గుండె పౌల్ గారి



షాపులో సన్నబియ్యం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ గనుక శివరాజ్ యాదవ్ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి గ్రామ శాఖ దండబోయిన ధర్మేందర్ వివిధ కాంగ్రెస్ లీడర్స్ నాయకులు డీలరు గుండె పౌల్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటి సౌభాగ్యం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనమేరకు26వ వార్డు లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిసిసి సభ్యుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెంచా రావ్ బుచ్చిరెడ్డి బచ్చన్నపేట మండల్ అధ్యక్షులు నూకల



బాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ , వేమల పద్మ, కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు, ఉల్లెగుల మధు, ఉల్లెగుల శ్రీను, మచ్చ ప్రవీణ్,, కడారు ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ పట్టణ మహిళా అధ్యక్షురాలు, ఇస్త్రారిశ్రీలత, కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాము నరసింహారావు, తదితరులు పాల్గొని , తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులకు సన్న బియ్యం అందించారు.

# శ్రీరామనవమి కి సర్వం సిద్ధం..

## అధికారుల విధులు అత్యంత కీలకం: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 05,( సాక్ష్యం న్యూస్ ),
శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి సర్వం సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు .శనివారం భద్రాచలం మిథిలా స్టేడియంలో



సెక్టార్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామచంద్రస్వామివారి వేడుకలు భక్తులు ప్రశాంతంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. కళ్యాణ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సెక్టార్ అధికారులు విధులు అత్యంత కీలకమని తెలిపారు. నేడు ఉదయం 5.30 గంటలకు సెక్టార్ అధికారులు, సిబ్బంది కేటాయించిన సెక్టార్ విధులకు హాజరు కావాలని సూచించారు. సెక్టార్ అధికారులు నిర్వహించే విధులపై క్లారిటీ ఉండాలని స్పష్టం చేశారు. భక్తులు ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి భక్తులు రావడం వల్ల రద్దీ పెరుగుతుందని భక్తులు ఇబ్బందులు పడతారన్నారు. తలంబ్రాలు మిథిలా స్టేడియంలో తలంబ్రాలు ఇవ్వబడవని, తలంబ్రాలు కొరకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ద్వారా ఉచిత పంపిణీకి ఏర్పాట్లు చేశామని భక్తులు గమనించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ప్రతి సెక్టార్ లో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. టికెట్ ఉన్న భక్తులను మాత్రమే కళ్యాణ మండపంలోకి అనుమతించాలని, టికెట్ లేకుండా రానిస్తే సెక్టార్ అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా భక్తులకు ఉపశమనం కలగడానికి ప్రత్యేకంగా మిస్ట్ ఫాగర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడీఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ దామోదర్, సెక్టార్ అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# మహిమాన్వితుడు రామయ్య



త్రేతాయుగంలో వీరుడు అనే రుషి రాముడి కోసం తపస్సు చేశాడట. ఆ తపస్సుకు మెచ్చి స్వామి ప్రత్యక్షమైనప్పుడు... తనలో స్థిర నివాసం ఏర్పరచుకోమని కోరడంతో రాముడు సరేనంటూ అనుగ్రహించాడట. కొంతకాలానికి తండ్రికి ఇచ్చిన మాటను మన్నించి రాముడు- సీతాదేవి, లక్ష్మణుడి సమేతంగా అడవులకు వెళ్లాడు. ఆ సమయంలో మారీచుడు బంగారులేడి రూపంలో రావడంతో సీతాదేవి తనకు ఆ జింకను తెచ్చిపెట్టమని పట్టుబట్టింది. అలా రాముడు జింకను వేటాడుతూ ఈ ప్రాంతానికి వచ్చాడని అంటారు. చివరకు జింకపైకి బాణాన్ని సంధించడం వల్ల అందులోంచి రాక్షసుడు బయటకు వచ్చాడనీ... ఆ రాక్షసుడి దాహం తీర్చేందుకు ఈ ప్రాంతంలో ఓ చోట చేత్తో తడమడం వల్ల నీరు వచ్చిందనీ చెబుతారు. ఆ తరువాతే స్వామి ఇక్కడ స్వయంభువుగా వెలిశాడనీ పురాణగాథ. ఈ ఆలయంలో స్వామి మీసాలతో ఉత్తరముఖాన దర్శనమిస్తాడు. గర్భగుడిలో స్వామి ముందు ఉన్న రామగుండంలోని నీరు ఎక్కడి నుంచి వస్తోందో ఇప్పటికీ అర్థంకాదని చెబుతారు ఆలయ నిర్వాహకులు. గుడి వెనుకభాగంలో ఉన్న పాల-జీడి గుండాల్లో స్నానం చేసి స్వామిని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ఇప్పటికీ రాక్షసుడి దాహం తీర్చేందుకు రాముడు తవ్విన ప్రాంతాన్ని పరిశుభ్రమైన వస్త్రంతో తుడిస్తే నీరు ఊరుతుందని అంటారు. ఈ గుట్టపైన వాల్మీకి గుహనూ హనుమంతుడి విగ్రహాలనూ దర్శించుకోవచ్చు. ఈ ఆలయంలో కార్తికంలోనూ స్వామికి కల్యాణాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా కార్తిక పౌర్ణమి నుంచి ఏకాదశి వరకూ పెద్ద ఎత్తున జరిగే జాతరలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది భక్తులు తరలిరావడం విశేషం.

## జీడికల్‌లో సతీసమేతంగా కొలువుదీరిన రాముడు

నేడు జీడికంటి రాములోరి కల్యాణం

ఉదయం 9:00గంటలకు బిందెతీర్థం

మధ్యాహ్నం12:00గంటలకు కళ్యాణం

## భక్త జనసంద్రం కానున్న క్షేత్రం



జనగామ, ఏప్రిల్ 5(సాక్ష్యం):
జీడికల్ గ్రామం లో వెంచేసియున్నటువంటి శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయం లో నేడు శ్రీ రామ నవమి సందర్భంగా ఉ .9:00గం.. బిందెతీర్థం వెళ్ళుట ఉ.9:30గం.. విశేష అభిషేకం తదుపరి ఉ.11:00గం.. లకు స్వామి,అ మ్మవార్లను పల్లకి మీదకి వేంచేపు చేయుట ఉ .11:30గం.. లకు కళ్యాణ మండపం కి తీసుకవెళ్లటం మ.12:00గం.. కళ్యాణం ప్రారంభం కావున చైర్మన్ గలరని చైర్మన్ మరియు డైరెక్టర్లు కోరుతున్నారు.

కాగా.. శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం జనగాం సమీపంలోని జీడికల్ గ్రామంలో ఉన్న ఒక ప్రసిద్ధ శ్రీరామ ఆలయం.ఒక స్థానిక కథనం ప్రకారం, ఆలయ ఉనికి 'త్రేతయుగ' నాటిది, ఇక్కడే రాముడు ప్రవాసంలో ఉన్నప్పుడు, రాక్షస మారిచాను బాణంతో కాల్చి చంపాడని చెబుతారు, అతను బంగారు జింకల వేషంలో వస్తాడు. మరిచా రాముడి క్షమాపణ కోరినప్పుడు మరియు ఆయనను ఆరాధిస్తానని మట్టితో లేదా సహజ రాతి శిల లోపల ఉన్న చెరువుతో అయినా, లార్డ్ శ్రీ రాముడు బంగారు జింకల కోసం తన వెంట పడేటప్పుడు ఈ స్థలాన్ని సందర్శించినట్లు ఆధారాలు విసిరాడు. స్థానిక పురాణాలు లార్డ్ శ్రీ రామా అయితే తన వనవాసులో, భరద్వాజ్ %ఋస్త్రవ% షి సలహా మేరకు మలయావతి నదికి ఎదురుగా ఉన్న అందమైన కొండ చిత్రకూట్ వద్ద బస చేశాడు. ప్రకృతి వైభవం మరియు ప్రశాంతత గురించి మాట్లాడటానికి చాలా ప్రభువును అభ్యర్థిస్తుంది. జింకను చనిపోయినట్లుగా లేదా సజీవంగా తీసుకురావడానికి తనను తాను సాహసించి, సీత దేవిని విడిచిపెట్టి, తన లేకపోవడంతో ఆమెను రక్షించడానికి తన సోదరుడు శ్రీ లక్ష్మణుడిని అప్పగించాడు. ప్రభువు చేత బంగారు జింకను వెంబడించినప్పుడు, స్వామి పొందుతాడు దానిని సజీవంగా తీసుకురావడానికి విసిగిపోయి, దానిపై బాణం వేసి, బాధించి, రాతిపై పడేలా చేస్తుంది. కింద పడిపోయిన తరువాత జింక తనను తాను మానవ రూపంగా మారుస్తుంది, అది ప్రభువును కోపగించుకుంటుంది మరియు అతని వివరణపై అతని పేరు చిత్రరాధ అని అర్థం మరియు కౌశిక మహారాషి చేత శపించబడ్డాడు మరియు శ్రీ రామస్ బాణం ద్వారా విముక్తి పొందాడు మరియు అతని దయ కోసం స్వామిని ప్రశంసించాడు. శ్రీ రాముడు ఆనందించాడు దీని ద్వారా చిత్రరాధకు ఏమైనా కోరిక ఉందా అని అడుగుతుంది? చిత్రరాధ ప్రభువు పవిత్ర పాదాలను తాకిన నీటిని అడుగుతాడు. అక్కడ ఉన్న శ్రీరాముడు తన బొటనవేలితో దగ్గరలో ఉన్న ఒక చిన్న రాతిని నొక్కి, దాని గుండా ప్రవహించమని ప్రభువైన గంగాను ప్రార్థిస్తాడు, దీనిని "ఉత్తర గంగా" గా ప్రసిద్ధి చెందాడు. ఈ రోజు కూడా, రంధ్రం నుండి దుమ్మును క్లియర్ చేసిన తరువాత, వేళ్ళు తడిసిపోవడాన్ని అనుభవించవచ్చు. బద్రాచలం వద్ద పూజారులు శ్రీ రాముడు మరియు శ్రీ సీతా దేవి వివాహానికి "తలంబ్రాలు" సిద్ధం చేస్తున్న సమయంలో ఆలయ ప్రాంగణంలో బియ్యం రంగు పసుపు రంగులోకి మారిందని స్థానిక ప్రజలు గమనించవచ్చు.



మరియు డైరెక్టర్లు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సకల ఏర్పాట్లు చేసారు. జై శ్రీమన్నారాయణ జై శ్రీ రామ భగవత్ బంధువులు అనద్రు విచ్చేసి రామయ్య కల్యాణాన్ని కనులారా తిలకించ వాగ్దానం చేసినప్పుడు, తరువాతి ఈ ఆలయంలోని కొండపై 'స్వయంభు'గా ఉద్భవించటానికి అంగీకరిస్తాడు. శ్రీ రాముడి పాదుకా లేదా బంగారు జింక మరణించిన ప్రదేశం, స్థానికంగా ప్రసిద్ధి " లేడీ బండా ", ప్రతి భవనం, ఇది ఒక రాయి లేదా ఎక్కువ, ఇది భారతదేశంలోని అనేక ఋషులకు నిలయంగా మారింది. ఒక రోజున, శ్రీ రాముడి యొక్క అంకితభావంతో ఉన్న భార్య ఒక అందమైన బంగారు జింకను తీసుకువెళ్ళి, తన గుడిసె ఇంటి తోటను అలంకరించి, తన ఉనికి కోసం

శ్రీ రాముడి విగ్రహాన్ని తన ముందు ఉంచి గొప్ప తపస్సులో ఉన్న సమీప %ఋస్త్రవ% షిని కూడా దేవుడు ఆశీర్వదిస్తాడు మరియు ఏదో కోరుకుంటాడు. "వీర = గొప్ప" గొప్ప ఋషి భూమిపై తన జీవితం వరకు "పాదా సేవా" (పాద సేవా సమర్పణ ప్రార్థనలు) చేయటానికి అవకాశం అడుగుతాడు. శ్రీరాముడు తన భక్తితో సంతోషంగా ఉన్నాడు, తాను చేసిన వాటిని విగ్రహంలోకి అప్పగించడం ద్వారా కోరుకునేవారిని ఇస్తాడు మరియు ఈ ప్రదేశంలో తన పాదాల దుస్తులు వెనుక వదిలివేసి, ఈ ప్రదేశం వీరచలం గా ప్రసిద్ధి చెందుతుందని చెబుతుంది. ఈ రోజు కూడా మీరు ఈ ప్రదేశంలో అడుగు పెడితే, ఒక రాతితో ఉన్న చెరువు మరియు శ్రీ రామ పాదుకా ఆరాధనలో ఉన్నట్లు గమనించవచ్చు. ఆలయ ప్రాంగణంలో నీటిని ఉపయోగిస్తున్నప్పటికీ, చరిత్రలో ఇప్పటివరకు నీటి మట్టం తగ్గలేదు లేదా పెరగలేదు. వేసవిలో కూడా ఎండిపోని చెరువుపై ఈ ఆలయం నిర్మించబడింది.

# ఇద్దరు మోసగాళ్ళ అరెస్టు


వేములవాడ, సాక్ష్యం:
మోసగించి బంగారాన్ని తీసుకెళ్లిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపారు. వివరాల్లో కెళితే జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామంకు చెందిన రుద్ర రాంప్రసాద్ 35 లక్షల రూపాయలను సౌదీలో పనిచేసే తన బావ రవీందర్ బంగారం కొని ఇండియాకు పంపించమని తెలుపగా, రవీందర్ 40 తులాల బంగారాన్ని కొని ఇండియాకు పంపించే ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న రవీందర్ వద్ద పనిచేసే కాలువ వెంకటేష్, తొంటి బీరయ్య, గడ్డం అనిల్, ఇండియాలో ఉండే ఏనుగుల నాగరాజులు ఎలాగైనా అట్టి నలభై తులాల బంగారాన్ని కాజేయాలని ఉద్దేశంతో అట్టి నలభై తులాల బంగారాన్ని రుద్ర రాంప్రసాద్ కు అప్పచెప్తామని రవీందర్ ను నమ్మించారు. రవీందర్ వారి మాటలను నమ్మి మార్చి 26వ తేదీన సౌదీ నుండి బీరయ్య, అనిల్ లతో బంగారం ఇండియాకు పంపగా, శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న నిందితులు బీరయ్య, అనిల్, నాగరాజు ముందస్తు పథకం ప్రకారం శంషాబాద్ ఎయిర్పోర్టులో రుద్ర రాంప్రసాద్ పంపించిన సంతోష్ కు ఇవ్వకుండా, అతనిని మాటలతో మభ్యపెట్టి అట్టి నలభై తులాల బంగారం ఉన్న బ్యాగును ముగ్గురు నిందితులు తొంటి బీరయ్య గడ్డం అనిల్, ఏనుగుల నాగరాజు వేరే కారులో బ్యాగును వేసుకొని అక్కడినుండి పరారయ్యారు.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, నిందితులు తుంటి బీరయ్య, గడ్డం అనిల్లను రిమాండ్ కు పంపించినట్లు సీఐ వీర ప్రసాద్ పేర్కొన్నారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరి నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ వెల్లడించారు.

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన రామాలయం...

## కన్నుల పండుగగా సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 05,(సాక్ష్యం న్యూస్ ),
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఎదుర్కోలు ఉత్సవం కనుల పండుగగా నిర్వహించారు. శనివారం శ్రీరామనవమికి భద్రాద్రి రామయ్య దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన రాముల వారికి సుగుణాల రాశి సీతమ్మకు జరిగే కల్యాణ మహోత్సవానికి ఒక రోజు ముందు జరిగే ఎదుర్కోలు వేడుక ఆద్యంతం వైభవోపేతంగా నిర్వహించారు.ఋత్వికులు వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల ప్రతి సంభాషణల మధ్య వీనుల విందుగా ఈ పండువ సాగింది. ఆలయ పరిసరాల్లో భక్తుల జయజయధ్వానాలు, శ్రీరామ నామస్మరణలతో ఎదుర్కోలు మహోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వేదపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు. వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠల్ని వేదపండితులు వివరించారు. చూడచక్కని వాడు ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరపు పురోహితులు కీర్తించగా సుగుణాల రాశి సీతమ్మ వల్లే రామయ్యకు కీర్తి ప్రతిష్ఠలంటూ సీతమ్మ తల్లి తరుపున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు. వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల సంభాషణల మధ్య ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వధూ వరుల వంశాల విశిష్ఠతను వివరిస్తూ సీతారాముల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పారు. సీతారాముల గుణగణాలను కొనియాడారు. చల్లని సీతమ్మకు చక్కని రామయ్య చక్కని జోడి అని వేద పండితులు సంభాషించారు. వారి జంట కనుల పంట అని సీతారాముల వారిని కొనియాడారు.







## క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

వేములవాడ, సాక్ష్యం:
వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహించిన అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ టోర్నమెంట్ విజయవంతం అయింది. సమాజంలో ఆరు స్తంభాలు అయినా సమాజంలో ముఖ్య భూమిక పోషించే డాక్టర్లు, లాయర్లు,పోలీసులు, టీచర్లు, విలేకరులు, లైన్స్ క్లబ్ వారు సైతం ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. మేధావి వర్గానికి చెందిన వ్యక్తులు పాల్గొనడంతో జిల్లా వ్యాప్తంగా ఈ టోర్నమెంట్ కు ఆదరణ పెరిగింది. ఈ




మెగా టోర్నమెంట్ కప్పును పోలీస్ టీం కైవసం చేసుకోగా రన్నరప్ గా అడ్వకేట్స్ టీం నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, అడ్వకేట్ టీం కు చెందిన గిరి కిరణ్ కు దక్కించుకున్నారు . ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరయ్యారు. ఆది. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్ల వల్ల అన్ని శాఖల మధ్య సయోధ్య కుదురుతుందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని బడ్జెట్లో 450 కోట్లు కేటాయించిందని అన్నారు. అంతే కాకుండా వేములవాడ నియోజకవర్గం లోనీ మర్రిపల్లి వద్ద 5 ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు. వేములవాడ పట్టణంలో కూడా ఇండోర్ స్టేడియంకు తొందరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ ఉరుకుల పరుగుల జీవనంలో ఆరోగ్య మీద ప్రతి ఒక్కరు తప్పకుండా శ్రద్ధ వహించాలని క్రీడల వల్ల శారీరక,దృఢత్వం తో పాటు మానసికంగా కూడా మెరుగు అవ్వచ్చని అన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంకు రాజన్న క్షేత్రం ముస్తాబు

వేములవాడ, సాక్ష్యం:
వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం జరిగే సీతారాముల కళ్యాణానికి ఆలయం ముస్తాబవుతుంది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఈవో



వినోద్, ఆలయ అధికారులతో పర్యవేక్షిస్తున్నారు. దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం హరిహర క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఈ క్రమంలో రాజన్న ఆలయానికి శనివారం సాయంత్రం నుండి భక్తులు తరలివస్తున్నారు.

## ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ ఆర్జేసీ ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కోదాడ ఏప్రిల్ 5 (సాక్ష్యం)
పట్టణంలోని అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ ఆర్జేసీ ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రాన్ని అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య శనివారం ప్రారంభించారు. అనంతరం భారతదేశ మాజీ ఉ



ప ప్రధాని: బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. చిలుకూరు ఎంఈఓ మాగి గురవయ్య, ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, ఎన్ ఎస్ పి ఏఈ బలుగూరి దుర్గయ్య, ఆడెపు వెంకటేశ్వర్లు, కుడుముల స్వామి దాసు, అడ్వకేట్ జ్యోతి, యలమర్తి శౌరి, గంధం బుచ్చారావు, నందిపాటి సైదులు, అమరబోయిన. వెంకటరత్నం, ఇరుగు కిరణ్ కుమార్, గంధం రంగారావు, చెరుకుపల్లి కిరణ్, కన్నయ్య, షరీఫ్, మీసాల రవి పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాకు మహర్దశ..

## దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 05 ,(సాక్ష్యం న్యూస్):
భద్రాద్రి జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారన్నారు. సీఎం ప్రకటనతో శ్రమ ఫలించిందన్నారు. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారన్నారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంద%అఱ% తెలిపారు . దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు అన్నారు.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం లో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. అపర చాణిక్యుడిగా,అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు వినతి పత్రాలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి...**

ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది.
ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయ్,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు, రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వంగుర్తించిందన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తోంది
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, సాక్ష్యం:
క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ద్రుఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిత్యం బిజీగా ఉండే డాక్టర్లు,లాయర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, పాత్రికేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు అంతా ఒక చోట కలసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
### వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ

కోదాడ ఏప్రిల్ 5 (సాక్ష్యం)
ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ లు



అన్నారు. శనివారం కోదాడ పిఏసిఎస్ పరిధిలోని తమ్మర, తొగర్రాయి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, సామినేని నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాం రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, కమతం వెంకటయ్య, గుండపునేని ప్రభాకర్, మదన్, రౌతు వెంకటయ్య, సీఈవో మంద వెంకటేశ్వర్లు, సులోచనరావు, పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆర్పిఎల్ విజేతగా రక్షక్ రేంజర్స్

వేములవాడ, సాక్ష్యం:
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో రక్షక్ రేంజర్స్ జట్టు విజేతగా నిలిచింది. వేములవాడ పట్టణంలోని బాలానగర్ మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో గ్రూప్ ఎ లో జస్టిస్ జాగ్వార్స్ (అడ్వకేట్స్), లయన్ లెజెండ్స్ (లయన్స్ క్లబ్ మెంబర్స్), మెడికో మార్వెల్స్ (డాక్టర్స్) జట్లు, గ్రూపు బి లో రక్షక్ రేంజర్స్ (పోలీస్), బ్లాక్ బోర్డ్ బ్లాస్టర్స్ (టీచర్స్), హెడ్ లైన్ హిట్టర్స్ (మీడియా) జట్లు పోటీపడ్డాయి. లీగ్ దశలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జస్టిస్ జాగ్వార్స్, రక్షక్ రేంజర్స్ జట్ల మధ్య శనివారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న రక్షక్ రేంజర్స్ జట్టు 13.5 ఓవర్లలో 99 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. అనంతరం వంద పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జస్టిస్ జాగ్వార్స్ జట్టు 11.3 ఓవర్లలో కేవలం 43 పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అయింది. ఫలితంగా రక్షక్ రేంజర్స్ జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐఎంఏ ఆర్ పి ఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రక్షక్ రేంజర్స్ ఆటగాడు సిహెచ్ రాజు బ్యాటింగ్లో 17 బంతుల్లో 25 పరుగులతో నాట్ అవుట్ గా నిలవడంతోపాటు మూడు ఓవర్లు బౌలింగ్ చేసి తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. రన్నర్స్ గా నిలిచిన జస్టిస్ జాగ్వార్స్ జట్టులో బర్ల శ్రీను తను వేసిన మూడు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు సాధించి ఉత్తమ బౌలర్ అవార్డు పొందారు. మహిళ వైద్యుల మధ్య జరిగిన పోటీలో వేములవాడ వైద్యులతో కూడిన శక్తి వారియర్స్ జట్టు సిరిసిల్ల వైద్యులతో కూడిన రుద్రమ రైడర్స్ పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. విజేతలకు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లీలా శిరీష, ఉపాధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ అభినయ్, సీనియర్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి, డాక్టర్ మనోహర్, డాక్టర్ ఎం ఆనంద రెడ్డి, డాక్టర్ ఎన్ పద్మలత, డాక్టర్ శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, గవర్నమెంట్ లీడర్ బొడ్డు ప్రశాంత్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఆయా జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.












# ఘనంగా జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుక

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 05 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం వై జంక్షన్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన 117 వ జయంతి సభ సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట యోధుడు అన్నారు అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళితుల చిహ్నం జగ్జీవన్ రామ్ అన్నారు.జగ్జీవన్ రామ్ జన్మదినమ్ భారతదేశమంతటా దళిత బహుజనులు జరుపుకుంటున్నారని పాఠశాల విద్య కొనసాగుతున్నప్పుడు ఆయన మొదటిసారి వివక్షతను ఎదుర్కొన్నారని విశ్వవిద్యాలయంలో కూడా జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారని సమాజంలో ఒక



వర్గం పై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికి ఆయనకు ప్రేరేపన వచ్చిందన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి షెడ్యూల్డ్ కులాలను ఆయన సంఘటితం చేసినారని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొనేవారు అని సామాజిక సమానత్వంపై అందరిని చైతన్య పరిచినారు బీహార్ రాష్ట్రంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన జగ్జీవన్ రావు నేడు మన దేశానికి ఆదర్శ నాయకుడిగా ప్రతి సంవత్సరం తలుచుకుంటున్నామని ఆయన అడుగుజాడల్లో దళిత బహుజనలంతా పోరాటానికి రావాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, ముండ్లగిరి కాంతయ్య, ఉబ్బపల్లి కాశయ్య,తలకొప్పుల సైదులు, మచ్చ ఏడుకొండలు, పుట్టల దినేష్, మల్లయ్య, దైద శ్రీను, బొప్పాని నాగేష్, మంగళగిరి అంజి, నల్లగంతుల నాగభూషణం, మదుపు శ్రీను, మాడుగుల శ్రీను, వస్కుల భరత్, గూడపూరి శ్రీనివాస్, జయరాజు, పోతుగంటి కాశి,రెమడల క్రాంతి, ఈశ్వర చారి, రవీందర్ నాయక్, మల్లేష్,రవీందర్,దైద రవి, మోహన్ నాయక్, కార్తీక్, కిరణ్, వెంకన్న, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

కోదాడ ఏప్రిల్ 5 (సాక్ష్యం)
తొగర్రాయి గ్రామంలో జగ్జీవన్ రాం జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్జీవన్



రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మాజీ సర్పంచ్ డి లక్ష్మీనారాయణ, పసుపులేటి రామారావు, లిక్కి గురవమ్మ వెంకటయ్య, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాములు, మదన్ మోహన్, రవికుమార్, వేనేపల్లి నర్సింహారావు, లింగయ్య, పాముల శంభయ్య, అవినాష్, కళ్యాణ్, దిలీప్, మణి, నాగార్జున, మనోజ్, పవన్ పాల్గొన్నారు.

## ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నంపాపి రెడ్డి

కోదాడ ఏప్రిల్ 5(సాక్ష్యం):



కోదాడ శాసన సభ్యురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్కిటెస్టు, విద్యావంతురాలు మరియు కాంగ్రెస్ పార్టీ ఆపద కాలంలో అన్ని తనై కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చిన నాయకురాలు తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతమున ప్రాతినిధ్యం వహిస్తూ రెండు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలు ఉండాలంటే తక్షణమే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి లేదా మంత్రి హొదాతో సమానంగా ప్రభుత్వ చీఫ్ విప్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి కి ఒక లేఖ కూడా రాయాలని నిర్ణయించడం జరిగినది.

## డా,, బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి వేడుకలు

అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరంసాగించిన రాజకీయ దూరందరుడు

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 05 (సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా మిర్యాలగూడ వై జంక్షన్ రోడ్డు వద్ద సమతా వాది భారత మాజీ ఉప ప్రధాని డా,,బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండికత్తి లింగన్న మాదిగ మాట్లాడుతూ మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరందరుడు అని జీవిత కాలం ఓటమి ఎరుగని ధీరుడు అని నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్ గా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు గా 50 ఏండ్ల పార్లమెంటేరియన్ అని 30 ఏండ్ల కేబినెట్ మినిస్టర్ అని ఆయన మినిస్టర్ గా పని చేసిన కాలంలో అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు గా నిలిచాడని అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక



న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని బి జె ఆర్ అంటేనే ఓ చరిత్ర అని అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, ఆమహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ ఆయన జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మహనీయ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఉద్యమకారులుగా బాబుజీ గారి ఆశయాల సాధన కోసం ఆచరణలో ముందుకు సాగుతూ శ్రమిస్తామని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి రేవూరి గురువయ్య, రాష్ట్ర యువసేన నాయకులు జిల్లా నరేందర్, మాతంగి సైదులు, ఇంజమూరి ఏడుకొండలు, ఆర్టిస్ట్ అజయ్, మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీర్ మోటం ఆనంద్ కు సన్మానం

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్05 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని జంగాల కాలనీకి చెందిన మోటం ఆనంద్ తండ్రి నారాయణ నిరుపేద కుటుంబానికి చెందిన



ఆనంద్ కు మిర్యాలగూడ పట్టణంలోని అవంతిపురం మిషన్ భగీరథ ప్లాంట్ లో సివిల్ ఇంజనీర్ గా ప్రభుత్వ ఉద్యోగం లభించింది ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల హక్కుల రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడమంచి నరసింహ ఆధ్వర్యంలో ఆనంద్ కు శాలువాతో ఘన సన్మానం చేసి అనంతరం మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన ఆనంద్ సివిల్ ఇంజనీర్ గా ఉద్యోగాన్ని పొందడం మా తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం జంగాల కాలనీ,అధ్యక్షుడు కొండపల్లి ఏసు, మోటం నాగయ్య,మోటం వెంకన్న,విభూది శ్రీను, ఆలేటి రామలింగం,దుదురుకు శివ,మోతే గోవర్ధన్,కప్పరి సురేష్,కేతావత్ రాయికల్,తదితరులు పాల్గొన్నారు.

## సులోచనరావు ఆధ్వర్యంలో జగ్జీవనరాం జయంతి వేడుకలు

కోదాడ ఏప్రిల్ 5 (సాక్ష్యం):
కోదాడ మండలంలోని తొగర్రాయి గ్రామంలో సులోచనరావు ఆధ్వర్యంలో శనివారం జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



నాయకులు అమరనాయని వెంకటేశ్వరరావు, దొంగల లక్ష్మీనారాయణ, రామారావు, గాంధీ, లిక్కి గురవమ్మ, వెంకటయ్య, మదన్ మోహన్, నర్సింహారావు, కొండపల్లి ఆంజనేయులు, వేలాద్రి, కొండలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పేదవాడి ఆత్మగౌరవ ప్రతిక: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నార్కట్ పల్లి ఏప్రిల్ 05(సాక్ష్యం):
నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం



ఇవ్వనున్నమన్నారు. సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని తెలిపారు. ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని పాలిష్ చేసి తిరిగి రీసైకిలింగ్ చేసి మిల్లర్లు అమ్ముతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, 3 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. తాము 21 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా చేర్చడం జరిగిందని, మరో 21 లక్షలు చేర్చనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హాయములో బ్రాహ్మణ వెల్లెముల పథకాన్ని మూలన పెట్టిందని ,పదేళ్లలో నత్త నడక నడిచిన బ్రాహ్మణ వెల్లేముల కు 100 కోట్ల రూపాయలను కేటాయించి బ్రాహ్మణ వెల్లేములకు నీటిని తీసుకురావడం జరిగిందన్నారు . తమ ప్రభుత్వ హాయంలో పేదల కళ్ళలో సంతోషం కనబడుతున్నదని అన్నారు. చిన్నతనంలో తాను కూడా కింద కూర్చుని ఇలాగే భోజనం చేశానని ,తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వనున్నదని, ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తుందని, ప్లాట్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పార సీతయ్య ఆధ్వర్యంలో జగ్జీవనరాం జయంతి వేడుకలు

కోదాడ ఏప్రిల్ 5 (సాక్ష్యం)
కోదాడలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య ఆధ్వర్యంలో శనివారం



నిర్వహించిన జగజ్జివన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి బాల్ రెడ్డి, ఆలూరు సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ యాదవ్, మాలోత్ సైదా నాయక్, వీరా రెడ్డి, సీతన్న మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా సన్నద్ధం చేయాలి: ఎంఈఓ పానుగోతు సైదా నాయక్

ఘనంగా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల 31వ వార్షికోత్సవ వేడుకలు

పాఠశాలలో చదివిన వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారు:కె వి ప్రకాష్

చిట్యాల ఏప్రిల్ 05(సాక్ష్యం)
చిట్యాల పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్






హైస్కూల్ లో 31వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల మండల విద్యాధికారి పానుగోటి సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకి చిన్నప్పటి నుండే ఉన్నత స్థాయికి ఎదేగేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు. ర్యాంకుల కోసం కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో పిల్లలు మానసికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సరే తట్టుకోవాలి అంటే చిన్నప్పటి నుండే వారిని ఆకోవలో ఆలోచింపచేసేలా చేయాలన్నారు.




విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ కెవి.ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ఈపాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్ లలో కూడా లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని గుర్తుచేశారు. చదువు ఒక్కటే కాకుండా సంస్కృతి, సాంప్రదాయాలు క్రీడల విషయంలో కూడా రాణించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషా ప్రకాష్, ఉపాధ్యాయులు అతుల్య అక్షయ్,అనంతుల వెంకన్న,నర్రా భిక్షంరెడ్డి,షాలిని,శ్రీలక్ష్మి,సబిత,జ్యోతి,సుచరిత, పూర్ణకళ,లలిత, విజయలక్ష్మి,రెజి, సోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సమస్యలు పరిష్కరించండి

మంత్రి శ్రీధర్‌బాబును కోరిన ఈటల

హైదరాబాద్,ఏప్రిల్5: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్‌బాబును.. భాజపా ఎంపీ ఈటల



రాజేందర్ కోరారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు సరిగా లేవని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని కోరారు. చిన్న దేవాలయాలను కూడా దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఉండాలని.. చెత్తంతా బాలాజీనగర్‌కు పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని శ్రీధర్‌బాబును కోరారు. సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి వేడుక

**యువత సంఘసంస్కర్త జగ్జీవన్ రావ్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**బిజెపి పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీ విశ్వకర్మ యోజన స్టేట్ స్టీరింగ్ కమిటీ మెంబర్ ఎడ్ల రమేష్ కుమార్**

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 05 (సాక్ష్యం న్యూస్):



బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర సెక్రటరీ విశ్వకర్మ స్టేట్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం రామచంద్ర గూడెం చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధులు అని క్విట్ ఇండియా,ఉప్పు సత్యాగ్రహం, శాసన ఉల్లంఘన వంటి ఉద్యమాల్లో పాల్గొని రెండుసార్లు జైలుకు సైతం వెళ్లారని అతి చిన్న వయసులోనే రాజకీయ లోకి ప్రవేశించి బీహార్ కేవలం 26 సంవత్సరాల వయసులోనే ఎమ్మెల్యేగా సేవలందించారని తెలిపారు, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా రాజ్యాంగ నిర్మాణంలో పలు కీలక కమిటీల్లో విశేష కృషి చేశారని తెలిపారు స్వతంత్ర పూర్వం ఏర్పడ్డ తాత్కాలిక కేంద్ర ప్రభుత్వం లో తొలి బహుజన కేంద్ర మంత్రిగా నియమితులయ్యారని ఆ తర్వాత కూడా 40 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యునిగా కార్మిక,రవాణా, కమ్యూనికేషన్లు, ఆహార, వ్యవసాయ, రక్షణ వంటి కీలకమైన శాఖల్లో మంత్రిగా, భారతదేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు, 1935 ఇండియన్ డీలిమిటేషన్ కమిటీ వద్ద దళితులకు, బీసీలకు ఓటు హక్కు ఉండాలని వాదించారు తను జీవించి ఉన్నంతకాలం కుల రహిత సమాజం, అందరికీ స్వేచ్ఛ,సమానత్వం బహుజన వర్గాల అభివృద్ధికి పాటు పడ్డారని ఈరోజు బహుజన యువకులు బహుజన సమాజం ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద శివ ఎస్సీ మోర్చా సెల్ జిల్లా కార్యదర్శి, పరంగి శ్యామ్, ఉప్పరి శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై హ్యాట్రిక్ ఓటమి..

## 25 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం



ఐపిఎల్ 2025 లో భాగంగా చిదంబరం స్టేడియంలో జరిగిన 17వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. అనంతరం 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయడంలో కే.ఎల్. రాహుల్ కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ జేక్ ఫ్రేసర్ డకౌట్ అయినప్పటికీ, రాహుల్ 51 బంతుల్లో 77 పరుగులు (6 ఫోర్లు, 3 సిక్సులు) చేసి స్కోర్ వేగం పెంచాడు. రాహుల్‌కు అభిషేక్ పోరేల్ 20 బంతుల్లో 33 పరుగులు జోడించాడు. అక్షర్ పటేల్ (21), సమీర్ రిజ్వి (15), ట్రిస్టాన్ స్టబ్స్ (24) పరుగులతో జట్టు టోటల్ స్కోర్‌ను ఇంకొంత ముందుకు తీసుకెళ్లారు. ఢిల్లీ క్యాపిటల్ బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడంలో చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/25) మినహా ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. ముఖేష్ చౌదరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీష పతిరానా చెరో వికెట్ తీశారు. 184 పరుగుల విజయ లక్ష్యంతో క్రీజులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆరంభంలోనే చతికిలబడింది. 2 ఓవర్లు కూడా పూర్తి అవకుండానే ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర 3 పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ తరువాతి ఓవర్‌లో 3 బంతులకే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో రుతురాజ్ గైక్వాడ్ కూడా 5 పరుగుల స్వల్ప వ్యక్తిగత స్కోర్ వద్దే వికెట్ కోల్పోయాడు. అలా 20 పరుగులకే చెన్నై జట్టు 2 కీలకమైన వికెట్స్ కోల్పోయింది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో 5.3 ఓవర్ల వద్ద ఓపెనర్ డెవోన్ కాన్వే (14 బంతుల్లో 13 పరుగులు) కూడా ఔట్ అయ్యాడు. కాన్వే హిట్ ఇచ్చిన బంతిని అక్షర్ పటేల్ ఎక్స్‌ట్రా కవర్‌లో సింపుల్ క్యాచ్ పట్టాడు. జట్టు స్కోర్ 41 ఉండగానే చెన్నై జట్టు 3 వికెట్లు లాస్ అయింది. శివం దూబే (18), రవీంద్ర జడేజా (2) పరుగులకే ఔట్ అయినప్పటికీ విజయ్ శంకర్ 54 బంతుల్లో 69 పరుగులు చేసి నాటౌట్‌గా తుది వరకు పోరాడాడు. 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తరువాత మహేంద్ర సింగ్ ధోనీ క్రీజులోకి వచ్చాడు. అప్పటికి చెన్నై గెలవడానికి 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సి ఉంది. 26 బంతుల్లో 30 పరుగులు చేసిన ధోనీ కూడా నాటౌట్‌గానే మిగిలాడు. నిర్ణీత 20 ఓవర్లలో 158 పరుగులే చేయడంతో చెన్నై జట్టు ఢిల్లీ చేతిలో 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజయ్ శంకర్ పోరాటం వృథా అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ (2/27) తో రాణించాడు. మిచెల్ స్టార్క్, ముకేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్‌లు ఓడిపోయి ఐపిఎల్ 2015 పాయింట్స్ పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లో అన్నీ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 పాయింట్స్‌తో నెంబర్. 1 ర్యాంక్‌లో ఉంది. ఈ మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవికా దేవి, భార్య సాక్షి, కూతురు జివా అటెండ్ అయ్యారు. దీంతో ధోనీ రిటైర్ అవుతున్నారా అనే ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ పరిస్థితుల్లో విజయ్ శంకర్, శివమ్ దూబే ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. కానీ దూబే(18)ను విప్రజ్ నిగమ్ క్యాచ్ ఔట్ చేసి సీఎస్‌కేను కోలుకోలేని దెబ్బతీసాడు. రవీంద్ర జడేజా(2)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో సీఎస్‌కే 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. తక్కువ స్కోర్లకే టాప్-5 బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.ఆ తర్వాత ధోనీతో కలిసి విజయ్ శంకర్ నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విజయ్ శంకర్ 43 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవర్లు అయిపోతున్నా.. ఈ ఇద్దరూ భారీ షాట్లు ఆడకుండా జిడ్డు బ్యాటింగ్‌తో సీఎస్‌కే అభిమానులను విసిగించారు. పిచ్ కూడా నెమ్మదిగా మారడంతో బ్యాటింగ్ చాలా కష్టమైంది. తొలి 18 బంతుల్లో ధోనీ ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. తాను ఎదుర్కొన్న 19వ బంతిని ధోనీ సిక్సర్ బాదాడు. గెలుపు కోసం కాకుండా రన్ రేట్ మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ధోనీ-శంకర్ బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది. చివరి ఓవర్‌లో హిట్టింగ్ చేసిన ఈ ఇద్దరూ పరుగుల వ్యత్యాసాన్ని తగ్గించారు. ఈ మ్యాచ్‌లో అత్యంత విలువైన ఆటగాడిగా కేఎల్ రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77)అద్భుత హాఫ్ సెంచరీతో రాణించాడు.

చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు మంచి లక్ష్యాన్ని అందించాడు. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ కారణంగా ఈ పిచ్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ అదనంగా 25 పరుగులు చేసింది. ఇది ఢిల్లీ క్యాపిటల్స్ విజయాన్ని సులువు చేసింది. ఈ మ్యాచ్‌లో విప్రజ్ నిగమ్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన విప్రజ్ నిగమ్ రెండు కీలక వికెట్లు తీయడంతో పాటు 27 పరుగులే ఇచ్చాడు. పవర్ ప్లేలోనే డెవాన్ కాన్వే(13)ను ఔట్ చేసిన విప్రజ్ నిగమ్.. అనంతరం డేంజరస్ శివమ్ దూబే(18) పెవిలియన్ చేర్చాడు. ఈ రెండు వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(0) డకౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ పోరెల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ చెలరేగాడు. ముఖ్యంగా అభిషేక్ పోరెల్ చూడ చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలో ఢిల్లీ వికెట్ నష్టానికి 51 పరుగులు చేసింది.అయితే నిలకడగా ఆడుతున్న ఈ జోడీని జడేజా విడదీసాడు. అభిషేక్ పోరెల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్ పటేల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే అతన్ని నూర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సమీర్ రిజ్వీతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన రాహుల్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 56 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఖలీల్ అహ్మద్ విడదీసాడు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ భారీ షాట్లు ఆడాడు. మతీష పతీరణ వేసిన ఆఖరి ఓవర్‌లో కేఎల్ రాహుల్, అషుతోష్ శర్మ ఔటైనా.. ఢిల్లీకి మంచి లక్ష్యమే దక్కింది.



## కేఎల్ రాహుల్ ఖాతాలో అరుదైన ఘనత

ఢిల్లీ తరపున ఓపెనింగ్ బ్యాటర్‌లో కేఎల్ రాహుల్ బరిలోకి దిగి ప్రత్యేక జాబితాలో చోటు సంపాదించాడు. కేఎల్ రాహుల్ ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రత్యేక క్లబ్‌లోకి ప్రవేశించాడు.ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ బ్యాటర్‌గా 100 మ్యాచ్‌లు ఆడిన 13వ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ కంటే ముందు ఓపెనింగ్ బ్యాటర్లుగా 100 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్లు 12 మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు కేఎల్ రాహుల్ సీఎస్కేపై ఓపెనింగ్ బ్యాటర్‌గా ఆడటం ద్వారా ప్రత్యేక జాబితాలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఓపెనింగ్ బ్యాటర్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. శిఖర్ ధావన్ తన కెరీర్‌లో 202 మ్యాచ్‌లు ఆడాడు. దీని తర్వాత రెండో నంబర్‌లో డేవిడ్ వార్నర్ ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 163 మ్యాచ్‌లు ఆడగా.. అజింక్య రహానే 127 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్ 123 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ 123 మ్యాచ్ లతో జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్ 2025లో కేఎల్ రాహుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. కానీ ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. కేఎల్ రాహుల్ 5 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ జీషన్ అన్సారీ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఢిల్లీకి ముందు కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడేవాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నోకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే ఈ సీజన్ లో కేఎల్ రాహుల్ ఢిల్లీ తరపున ఆటగాడిగా పాల్గొంటున్నాడు.

# పంజాబ్ పై రాయల్స్ భారీ విజయం

## రాణించిన జైస్వాల్, ఆర్చర్

అన్ని రంగాల్లో సత్తా చాటిన మాజీ చాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్ లో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. శనివారం చండీగఢ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ పై 50 పరుగులతో విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో 7వ ప్లేస్ కు ఎగబాకింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ (45 బంతుల్లో 67, 3 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ తడబడి, సీజన్ లో తొలి పరాజయాన్ని మూటగట్టుకుంది. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 155 పరుగులకు ఆలౌటైంది. మిడిలార్డర్ బ్యాటర్ నేహాల్ వధేరా (41 బంతుల్లో 62, 4 ఫోర్లు, 3 సిక్సర్లు)తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో ఆర్చర్ కు 3 వికెట్లు దక్కాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్స్ కు ఓపెనర్లు జైస్వాల్, సంజూ శాంసన్ (38) అద్భుత ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ పంజాబ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా జైస్వాల్ కళ్లు చెదిరే సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ ఫస్ట్ వికెట్ కు ఏకంగా 89 పరుగులు సాధించారు. ఆ తర్వాత సంజూ ఔటైనా, జైస్వాల్ తన దూకుడుని తగ్గించలేదు. ధాటిగా ఆడుతూ 40 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వేగంగా ఆడుతూ, వికెట్ కోల్పోయాడు. ఆ తర్వాత రియాన్ పరాగ్ (43 నాటౌట్), షిమ్రాన్ హిట్ మెయర్ (20) వేగంగా ఆడటంతో 200 పరుగుల మార్కును దాటింది. ఛేజింగ్ లో ఫస్ట్ ఓవర్లోనే పంజాబ్ కు ఎదురుదెబ్బ తాకింది. ఇన్నింగ్స్ ఫస్ట్ బంతికే ప్రియాంశ్ ఆర్య డకౌటయ్యాడు. ఇక సూపర్ ఫామ్ లో ఉన్న కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (10) ను కూడా ఔటవడంతో ఆతిథ్య జట్టుకు షాక్ తగిలింది. ఈ రెండు వికెట్లను ఆర్చర్ తీశాడు. మార్కస్ స్టొయినిస్ (1) కూడా విఫలం కావడంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో నిలిచింది. ఈ దశలో నేహాల్, గ్లెన్ మ్యాక్స్ వెల్ (30) భారీ భాగస్వామ్యంతో ఆదుకున్నారు. వీరిద్దరూ వేగంగా ఆడుతూ ఐదో వికెట్ కు 88 పరుగులు జోడించారు. అయితే రెండు బంతులు తేడాతో వీరిద్దరూ ఔటవడంతో పంజాబ్ కు ఓటమి ఖాయమైంది. చివర్లో శశాంక్ సింగ్ (10 నాటౌట్) ఉన్నప్పటికీ, టార్గెట్ భారీగా పెరగడంతో తానేమీ చేయలేక పోయాడు. బౌలర్లలో సందీప్ శర్మ పొదుపుగా బౌలింగ్ చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు.

# డగౌట్ నుండి ముంబై టీమ్ కు రోహిత్ సూచనలు

డగౌట్ లో ఉండి, ఎప్పటికప్పుడు మ్యాచ్ ను అంచనా వేస్తూ, ముంబై టీమ్ కు రోహిత్ సూచనఈ సీజన్ లో పూరన్ భీకర ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటివరకు 75, 70, 44 పరుగులతో ఆరెంజ్ క్యాప్ ను కూడా తన సొంతం చేసుకున్నాడు. ఇక ముంబైతోనూ సూపర్ టచ్ లో కన్పించిన పూరన్ ను స్లో బౌన్సర్ తో హార్దిక్ బోల్తా కొట్టించాడు. అతనికి అలా బౌలింగ్ చేయాలని రోహితే సూచించినట్లు కామెంటేటర్ సబా కరీం తెలిపాడు. పూరన్ వికెట్ పడిన తర్వాత ఉద్వేగంతో రోహిత్ ప్రవర్తించిన విధానంపై కరీం మాట్లాడాడు. ఇక ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై 12 పరుగులతో ఓడిపోయింది. ఇక మ్యాచ్ లో రోహిత్ ఇన్వాల్వ్ మెంట్ పై నెటిజన్లు ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. గాయాలతో ఇబ్బంది పడుతున్న స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, రోహిత్ త్వరలోనే జట్టులోకి వస్తారని హార్దిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ టోర్నీలో మూడు మ్యాచ్ లు ఆడిన రోహిత్ 21 పరుగులే చేశాడు. తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై డకౌట్, ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 8 రన్స్, ఆర్సీబీపై 13 పరుగులు చేశాడు. మొత్తం 3 మ్యాచ్ ల్లో 21 పరుగులతో విఫలమయ్యాడు. గత జనవరిలో ఆస్ట్రేలియాపై ఐదో టెస్టులో గాయపడిన జస్ ప్రీత్ బుమ్రా ఇంకా కోలుకోలేదు. తనెప్పుడు అందుబాటులోకి వచ్చే దానిపై స్పష్టత లేదు. ఇక ఈ సీజన్ లో ముంబై తడబడుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లాడిన ముంబై.. కేవలం ఒక్కదానిలోనే విజయం సాధించింది. మూడింటిలో మూడు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది.



## హ్యాట్రిక్ విజయాలు అస్సలు ఊహించలేదు

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్

ఐపీఎల్ 2025 సీజన్‌లో హ్యాట్రిక్ విజయాలు దక్కుతాయని తాను అస్సలు ఊహించలేదని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో ఢిల్లీకి ఇది వరుసగా మూడో విజయం. మ్యాచ్ అనంతరం తమ వరుస విజయాలపై అక్షర్ పటేల్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇంత సునాయసంగా హ్యాట్రిక్ విజయాలు అందుకుంటామని తాము అస్సలు ఊహించలేదన్నాడు. సమష్టి ప్రదర్శనతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డాడు.ఇంత సునాయసంగా హ్యాట్రిక్ విజయాలు సాధిస్తామని అస్సలు ఊహించలేదు. జట్టులో ప్రతీ ఒక్కరు ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. జట్టు సమతూకంగా ఉంది. కెప్టెన్‌గా మూడు మ్యాచ్‌లకు మూడు గెలవడం చాలా సంతోషంగా ఉంది. జట్టు సమావేశంలో జరిగే చర్చలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. నన్ను నేను రక్షించుకునేందుకే ఈ రోజు నేను ఎక్కువగా బౌలింగ్ చేయలేదు. నా చేతి వేలికి గాయమైంది. నాకు బౌలింగ్ చేయాలనిపించింది. కానీ ఇది సుదీర్ఘమైన టోర్నీ కావడంతో రిస్క్ తీసుకోలేదు. ప్రతీ మ్యాచ్‌లో కొన్ని మంచి క్యాచ్‌లతో పాటు చేజార్చిన క్యాచ్‌లు ఉంటాయి. ఇంకా మేం సరైన మ్యాచ్ ఆడలేదు. మేం మంచి ఆరంభం అందుకున్నాం. కానీ ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ. మూమెంటమ్ ఎప్పుడైన మారవచ్చు.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.15 ఏళ్ల తర్వాత చెన్నై గడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఆ జట్టు చివరి సారిగా ఐపీఎల్ 2010 సీజన్‌లో చెపాక్ మైదానంలో గెలుపొందింది. గత 16 ఏళ్లలో ఢిల్లీ క్యాపిటల్స్ హ్యాట్రిక్ విజయాలు అందుకోవడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. అభిషేక్ పోరెల్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33), ట్రిస్టన్ స్టబ్స్(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) దూకుడుగా ఆడారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీష పతీరణ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులే చేసి ఓటమిపాలైంది. విజయ్ శంకర్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 69 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. ధోనీ(26 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్ నిగమ్(2/27) రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.



## తిలక్‌ను వెనక్కి పిలిచినదెవరు?

లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ తన పేలవమైన బ్యాటింగ్ కారణంగా 19వ ఓవర్‌లోనే రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఒక్కో పరుగు చేయడానికి కూడా అతను చాలా ఇబ్బంది పడ్డాడు. బౌండరీలు బాది మ్యాచ్ గెలిపించే అతని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. అతని స్థానంలో మిచెల్ సాంట్నర్ బ్యాటింగ్‌కు దిగాడు. కానీ దాని వల్ల కూడా ఫలితం లేకపోయింది. చివరికి ముంబై ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మ్యాచ్ అనంతరం పలువురు క్రికెట్ నిపుణులు ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెప్పాడా లేక హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆదేశించాడా, తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసింది ఎవరు అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ స్వయంగా తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేసి వెనక్కి పిలవాలనే నిర్ణయం తనదేనని వెల్లడించాడు. ఇది ఒక వ్యూహంలో భాగంగానే చేశానని ఆయన తెలిపాడు. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఫుట్‌బాల్‌లో మాదిరిగా తిలక్ వర్మను వెనక్కి పిలిచానని ఆయన చెప్పాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మేనేజర్ చివరి నిమిషంలో తన సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని మైదానంలోకి దించుతాడు. అదేవిధంగా క్రికెట్‌లో కూడా ఒక కొత్త ప్రయోగం చేయాలని ప్రయత్నించానని, అది చాలా ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. వాస్తవానికి, ముంబై చివరి 2 ఓవర్లలో 29 పరుగులు చేయాల్సి ఉంది. అయితే నిలకడగా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్న తిలక్ వర్మ ఈ ఓవర్‌లో కూడా బౌండరీ కొట్టలేకపోవడంతో ఐదో బంతి తర్వాత అతన్ని రిటైర్డ్ అవుట్ చేయాలని నిర్ణయించారు. అతను 23 బంతుల్లో కేవలం 25 పరుగులు మాత్రమే చేసి మైదానం వీడాల్సి వచ్చింది. ఈ విధంగా అతను ఐపీఎల్ చరిత్రలో రిటైర్డ్ అవుట్ అయిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతని కంటే ముందు 2022లో రవిచంద్రన్ అశ్విన్ రాజస్థాన్ తరపున ఆడుతూ లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనే రిటైర్డ్ అవుట్ అయ్యాడు. తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసినప్పుడు మొదట హార్దిక్ పాండ్యాపైనే ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా క్రికెట్‌లో ఇలాంటి పెద్ద నిర్ణయాలు కెప్టెనే తీసుకుంటాడు. తిలక్‌ను బయటకు పంపిన సమయం, అతని స్థానంలో సాంట్నర్‌ను పంపడంపై నిపుణులు సందేహాలు వ్యక్తం చేశారు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కూడా నెమ్మదిగా ఆడాడని వారు గుర్తు చేశారు. అతను 17 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు ప్రశ్నించారు. ఒకవేళ తిలక్‌ను బయటకు పంపాలనుకుంటే 2-3 ఓవర్ల ముందే ఈ చర్య తీసుకోవాల్సిందని వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవ వేడుక

## నవ్వించడం గొప్ప వరం.. 'మ్యాడ్ స్క్వేర్' లాంటి సినిమాలు మరిన్ని రావాలి : మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా జరిగిన ఈ వేడుకలో చిత్ర బృందం పాల్గొని తమ సంతోషాన్ని పంచుకుంది.

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళిపోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్ గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2 తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్ కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్ చేసిన తర్వాత సీక్వెల్ గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ అది సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం. మీ గుండె ఆ స్వచ్ఛతను ఎప్పటికీ కోల్పోవద్దు. నాకు తెలిసి ఒక దర్శకుడికి కావాల్సిన గొప్ప గుణం అది. చాలా ప్యూర్ గా కథను రాయగలగాలి. ఇలాంటి చిత్రాలు ఇంకెన్నో చేయాలని, మీ కెరీర్ లో అభివృద్ధి చెందాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాను. ఇలాంటి దర్శకుడికి అండగా నిలిచిన ఈ సినిమాకి పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ కంగ్రాట్స్. ముఖ్యంగా ఫాదర్ రోల్ చేసిన మురళీధర్ గారు అద్భుతంగా నటించారు. ఒక క్యారెక్టర్ ని దర్శకుడు ఊహించుకొని రాసుకున్నప్పుడు దానిని నిజమైన పర్ఫామెన్స్ యాక్టర్ ఇవ్వగలిగినప్పుడు ఆ కిక్ ఎంత ఉంటుందో ఒక యాక్టర్ గా నాకు తెలుసు. ఈ సినిమాకి పిల్లర్ లా నిలిచిన మురళీధర్ గారికి కంగ్రాట్స్. అలాగే ఆంథోనీ. సినిమా చూస్తూ, అతను ఎంటర్ అయినప్పుడు నేను కూడా చప్పట్లు కొట్టాను. మ్యాడ్-1 లో ఆంథోనీ అంటే దేంతోని అంటారు. నేను మరిచిపోలేని క్యారెక్టర్ అది. ఒక కామెడీ చేయగలిగిన క్యారెక్టర్ ని ఒక మాస్ హీరోలా ఎంట్రీ ఇవ్వడం బాగుంది. లడ్డు పాత్ర పోషించిన విష్ణు లేకపోతే ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయ్యేది కాదేమో అనిపించింది. నన్ను అందరూ అడుగుతుంటారు రాముడిగా చేయడం కష్టమా, రావణుడిగా చేయడం కష్టమా అని. రాముడిగా చేయడమే కష్టం. ఎందుకంటే ఇన్నోసెంట్ గా బిహేవ్ చేయడం మనం మర్చిపోయాం లైఫ్ లో. ఆ ఇన్నోసెన్స్ విష్ణు బాగా పర్ఫామ్ చేశాడు. ఆయనలో ఆ ఇన్నోసెన్స్ లేకపోతే ఈ సినిమాలో కామెడీ ఇంతలా వర్కౌట్ అయ్యేది కాదు. సంగీత్ ని, వాళ్ళన్నయ్య సంతోష్ ని చూస్తే.. నాకు వాళ్ళ గారు శోభన్ గారే గుర్తుకొస్తారు. నేను శోభన్ గారిని ఒకసారి కలిశాను. ఆయనంత హంబుల్ గా ఉండే మనిషిని నేను మళ్ళీ చూడలేదు. శోభన్ గారు మన మధ్యే ఉండి, సంగీత్ సక్సెస్ ని చూసి గర్వపడుతున్నారు అనుకుంటున్నాను. మీరు ఇలాగే మీ దర్శకుడిని నమ్ముకుంటూ ముందుకి వెళ్లిపోండి. సంగీత్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. మ్యాడ్ 1లో రామ్ నితిన్ యంగ్ గా ఉన్నాడు, ఒకప్పుడు నేను ఎలా ఉన్నానో అలాగే ఉన్నాడు. కెమెరా ముందు నిల్చోవడం అంత తేలిక కాదు. మ్యాడ్ లో రామ్ నితిన్ అద్భుతంగా నటించాడు. కామెడీ పలికించడం యాక్టర్ కి చాలా కష్టం. అందుకే నేను అదుర్స్-2 చేయడానికి ఆలోచిస్తున్నాను. రామ్ నితిన్ కి మంచి భవిష్యత్ ఉంది. నాకు 2011 లో పెళ్లి అయింది. అప్పుడు నితిన్ చాలా చిన్న పిల్లోడు. మాట్లాడటానికి కూడా భయపడేవాడు. అలాంటి నితిన్ నాతో ధైర్యం చెప్పిన ఒకే ఒక్క మాట.. బావ నేను యాక్టర్ అవుతాను అని. నేను నీ మనసుకి నచ్చింది చేసుకుంటూ వెళ్ళు చెప్పాను. నా సపోర్ట్ లేకుండా తనే కథలు ఎంచుకుంటూ ముందుకి వెళ్ళాడు. ఈరోజు నితిన్ సక్సెస్ చూసి గర్వంగా ఉంది. మంచి దర్శకులు, మంచి నిర్మాతలతో పని చేశాడు కాబట్టే నటుడిగా విజయాలు అందుకుంటున్నాడు. అలాగే సినిమాలో సత్యం రాజేష్, కార్తికేయ కామెడీకి కూడా బాగా నవ్వుకున్నాను. బ్రహ్మానందం గారు, ఎం.ఎస్. నారాయణ గారు, ధర్మవరం గారి తర్వాత ఆ స్థాయిలో కామెడీ పండించగల నటుడు సునీల్. భాష మీద పట్టు ఉంది. అలాగే కింద స్థాయి నుంచి ఎదుగుకుంటూ ఇక్కడికి వచ్చాడు. చాలా కాలం తర్వాత సునీల్ కామెడీ చూసి మళ్ళీ నవ్వుకున్నాను. సునీల్ విభిన్న పాత్రలతో అలరిస్తున్నాడు. కానీ, నవ్వించడానికే అతను పుట్టాడని నేను నమ్ముతాను. సంగీత దర్శకుడు భీమ్స్ గారికి, గీత రచయిత కాసర్ల శ్యామ్ గారికి, అలాగే ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి కంగ్రాట్స్. అత్తారింటికి దారేదిలో ఒక డైలాగ్ ఉంటుంది. మీ వెనకాల కనబడని ఒక శక్తి ఉంది అని, వీళ్ళందరి వెనుక ఆ కనబడని శక్తే మా నాగవంశీ. సినిమా అంటే చాలా ప్యాషన్ తనకి. మాట కఠినంగా ఉంటుంది కానీ, మనసు చాలా మంచిది. ఆ మంచితనమే తనని కాపాడుతుంది. వంశీతో త్వరలో ఒక సినిమా చేయబోతున్నాను. మా చినబాబు గారి చిన్నితల్లి హారిక నిర్మాతగా మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మ్యాడ్ టీం అందరికీ కంగ్రాట్స్. ఈ జన్మ అభిమానులకు అంకితం అని నాన్నగారితో చెప్పాను. మిమ్మల్ని ఆనంద పరిచే సినిమాలు చేస్తూ ఉంటాను." అన్నారు.



ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్ కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్ లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు. నేను ఒకే ఒక విషయం చెప్పి, ఈ ఉపన్యాసం ముగిస్తాను. నాకు ఇందాకటి నుంచి జై ఎన్టీఆర్ జై ఎన్టీఆర్ అని చూస్తూ ఉంటే 'జైంట్'(Jaint) గుర్తొస్తుంది. ఆయన నిజంగానే జైంట్." అన్నారు.

చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్ కి వచ్చిన బావ(ఎన్టీఆర్) గారి అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్ లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్-1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావగారు ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది. మా సినిమాకి జనాలు వచ్చారు. ఆ తర్వాత మీకు తెలిసిందే. సినిమా పెద్ద హిట్ అయింది. ఇప్పుడు మ్యాడ్-2 తో వచ్చాము. థాంక్యూ సో మచ్ బావ(ఎన్టీఆర్). మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మ్యాడ్ స్క్వేర్ సినిమా చూసి నటనలో పరిణితి కనబరిచావని బావగారు అన్నారు. దానికి కారణం మా దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారు. షూట్ లో ఒక మెంటర్ గా ఉన్నారు. అలాగే నా సహ నటులు నాకెంతో సపోర్ట్ చేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చినబాబు గారికి, నాగవంశీ గారికి, హారిక గారికి థాంక్స్." అన్నారు.

చిత్ర కథానాయకుడు సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "ఈ వేడుకకు విచ్చేసిన ఎన్టీఆర్ గారికి థాంక్యూ సో మచ్. మ్యాడ్ ట్రైలర్ ఆయన చేతుల మీదుగా లాంచ్ అయినప్పుడు ప్రపంచాన్ని గెలిచినంత ఆనందం కలిగింది. ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ మీట్ కి వచ్చినందుకు మళ్ళీ థాంక్స్. మాకు ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు." అన్నారు

చిత్ర కథానాయకుడు రామ్ నితిన్ మాట్లాడుతూ, "నేను సినీ పరిశ్రమకు వచ్చిన తర్వాత మొదట కలిసిన స్టార్ ఎన్టీఆర్ గారు. మా మ్యాడ్ ట్రైలర్ లాంచ్ ఎన్టీఆర్ గారి చేతుల మీదుగా జరిగింది. అది ఎప్పటికీ మరిచిపోలేను. ఇప్పుడు మళ్ళీ మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ మీట్ కి ఆయన చీఫ్ గెస్ట్ గా వచ్చారు. ఇంతకన్నా ఆనందం ఏముంటుంది. మాకు ఇంత సపోర్ట్ చేస్తున్న ఎన్టీఆర్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఎన్నో గొప్ప సినిమాలు అందించిన త్రివిక్రమ్ గారికి థాంక్స్. మమ్మల్ని ఇంతగా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు పాదాభివందనాలు." అన్నారు.

చిత్ర దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "ఈ వేడుకకు విచ్చేసిన ఎన్టీఆర్ గారికి, త్రివిక్రమ్ గారికి థాంక్స్. నేను ముగ్గురికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపాలి. నాగవంశీ గారు లేకపోతే నేను లేను, చినబాబు గారు లేకపోతే మ్యాడ్ లేదు, ఎడిటర్ నవీన్ నూలి గారు లేకపోతే ఇంత పెద్ద హిట్ లేదు. అలాగే, ఈ సినిమాలో భాగమై ఇంతటి విజయానికి కారణమైన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ పేరు పేరునా థాంక్స్." అన్నారు.

సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మాట్లాడుతూ, "మ్యాడ్ ని పెద్ద హిట్ చేశారు. మ్యాడ్ స్క్వేర్ ఇంకా పెద్ద హిట్ అవుతుందని విడుదలకు ముందు చెప్పాను. మా నమ్మకాన్ని నిజం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారికి, నిర్మాతలు హారిక గారికి, నాగవంశీ గారికి, చినబాబు గారికి, త్రివిక్రమ్ గారికి థాంక్యూ సో మచ్. ప్రతి మనిషి బాగు కోరే ఎన్టీఆర్ గారు ఈ వేడుకకి రావడం సంతోషంగా ఉంది." అన్నారు.

ప్రముఖ నటుడు సునీల్ మాట్లాడుతూ, "ఈ సినిమాలో నేను పోషించిన మ్యాక్స్ పాత్ర మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. ఈ చిత్రం ద్వారా ఈ జనరేషన్ ని కూడా నవ్వించే అవకాశాన్ని నాకు ఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు." అన్నారు.

ఈ వేడుకలో నటీనటులు ప్రియాంక జవాల్కర్, రెబా మోనికా జాన్, విష్ణు ఓఐ, సత్యం రాజేష్, కార్తికేయ, ఆంథోనీ రవి, రామ్ ప్రసాద్, గీత రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొని మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ క్రష్ రశ్మిక మందన్నకు బర్త్ డే విశెస్ చెబుతూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు.ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక వారియర్ లుక్ లో గన్, కత్తితో పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. 'రేయి లోలోతుల' పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. 'రేయి లోలోతుల' పాట ఎలా ఉందో చూస్తే - 'రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్, ముహూర్తం ఫిక్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది.
ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది.
మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్-ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది.
ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు.
ఈ చిత్రం గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'అరి' సినిమా నుంచి 'భగ భగ..' లిరికల్ సాంగ్ రిలీజ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ



ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల Ph.D నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు ఈ సినిమా నుంచి 'భగ భగ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను అనూప్ రూబెన్స్ ఫైర్ ఉన్న బీట్ తో కంపోజ్ చేయగా..వనమాలి పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు. షణ్ముక ప్రియ, రోహిత్ పీవీఎన్ఎస్ ఇంటెన్స్ గా పాడారు. 'భగ భగ..' సాంగ్ ఎలా ఉందో చూస్తే - 'మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు, భగ భగ భగ భగ మండే నీలో ఏదో సెగ, అంతులేని ఏంటి దగా, మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.

## 'కౌసల్య తనయ రాఘవ' ట్రైలర్.. ఏప్రిల్ 11న చిత్రం విడుదల

మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీలు వచ్చి చాలా కాలమే అవుతోంది. ప్రస్తుతం వెండితెరపై మాస్, మసాలా, యాక్షన్, కామెడీ చిత్రాలే కనిపిస్తున్నాయి. కానీ స్వచ్ఛమైన వింటేజ్ విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాలు కనిపించడం లేదు. ఆ లోటుని భర్తీ చేసేందుకు 'కౌసల్య తనయ రాఘవ' చిత్రం రాబోతోంది. రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి నటీనటులుగా ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు.

ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో శనివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఆర్కే నాయుడు, చంటి, నిర్మాత రత్నాకర్ సంయుక్తంగా ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను ఓపెన్ చేసిన తీరు.. కథను చెప్పిన తీరు.. పాత్రల్ని పరిచయం చేసిన విధానం బాగుంది.

సీతారాములు, రావణుడు అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని అర్థం అవుతోంది. ఓ ఊరు.. అందులో హీరో, హీరోయిన్, విలన్ పాత్ర.. అయితే ఈ చిత్రంలో మాత్రం ప్రేమతో పాటుగా మంచి సందేశాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. చదువు ముఖ్యమని అంతర్లీనంగా సందేశాన్ని ఇచ్చాడు దర్శకుడు. 80వ దశకంలో జరిగిన కథను తెరపై మరింత అందంగా మల్చినట్టు అనిపిస్తుంది.



కౌసల్య తనయ రాఘవ చిత్ర ట్రైలర్‌లో విజువల్స్, మ్యూజిక్ ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. యోగి రెడ్డి కెమెరా వర్క్ నాటి కాలానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. రాజేష్ రాజ్ తేలు మ్యూజిక్ ఎంతో వినసొంపుగా ఉంది. ఈ ట్రైలర్‌లో మ్యూజిక్, విజువల్స్ అయితే అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. త్వరలోనే ఈ సినిమాను ఏప్రిల్ 11న రిలీజ్ చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ట్రైలర్ లాంచ్ అనంతరం హీరో రాజేష్ మాట్లాడుతూ .. 'నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. కౌసల్య తనయ రాఘవ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది. ఏప్రిల్ 11న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

దర్శకుడు స్వామి పట్నాయక్ మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ సినిమా అద్భుతంగా వచ్చింది. నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నిర్మాత రత్నాకర్ ఈ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. రాజేష్, శ్రావణి, ఆర్కే నాయుడు ఇలా అందరూ అద్భుతంగా నటించారు. మా చిత్రం ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.
నిర్మాత రత్నాకర్ మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ సినిమాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ చిత్రాన్ని స్వామి పట్నాయక్ అద్భుతంగా తెరకెక్కించారు. రాజేష్, శ్రావణి చక్కగా నటించారు. మా చిత్రం ఏప్రిల్ 11న విడుదల కానుంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

నటుడు ఆర్కే నాయుడు మాట్లాడుతూ .. 'ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ప్రస్తుతం ట్రైలర్‌ను చూస్తే ఆడియెన్స్ థియేటర్లకు వస్తున్నారు. ఇందులో నేను ఓ ముఖ్యమైన పాత్రను పోషించాను. ఆ కారెక్టర్ అందరికీ నచ్చుతుంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

నటి మనీషా మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ లాంటి మంచి చిత్రంలో పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పారిజాతం పాత్ర నాకు ఎంతో స్పెషల్. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఏప్రిల్ 11న తప్పకుండా సినిమాని చూడండి' అని అన్నారు.

లోహిత్ మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ సినిమా అద్భుతంగా వచ్చింది. రాజేష్ ఈ చిత్రంలో చక్కగా నటించారు. డైరెక్టర్ స్వామి గారికి చాలా మంచి పేరు రాబోతోంది. నిర్మాత రత్నాకర్ గారు ఇలాంటి మంచి చిత్రాలు మరెన్నో నిర్మించాలి. ఆర్కే నాయుడు గారి పాత్ర అందరినీ ఆకట్టుకుంటుంది. ఏప్రిల్ 11న మా సినిమాను అందరూ థియేటర్లో చూసి ఆదరించండి' అని అన్నారు.

నటుడు చంటి మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ టీంతో నాకు రెండేళ్లుగా పరిచయం ఉంది. ఈ సినిమా కోసం టీం అంతా చాలా కష్టపడింది. సినిమా అద్భుతంగా వచ్చింది. రాజేష్ గొప్పగా నటించాడు. నాయుడు, స్వామి ఇలా అందరూ చక్కగా నటించారు. ఈ సినిమాను థియేటర్లో చూడండి. నేను ఆల్రెడీ చూశాను. మదర్ సెంటిమెంట్‌ను చక్కగా చూపించారు. ఏప్రిల్ 11న సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.

కెమెరామెన్ యోగిరెడ్డి మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ లాంటి మంచి చిత్రానికి పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ సినిమాకు డే వన్ నుంచి పని చేస్తూనే ఉన్నాను. ఈ చిత్రంలో ప్రతీ సీన్ అద్భుతంగా ఉంటుంది. డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఇందులో ఏ ఒక్కరూ నటించలేదు. అందరూ తమ తమ పాత్రల్లో జీవించేశారు. కెమెరావర్క్, మ్యూజిక్ చాలా రిచ్‌గా ఉంటుంది' అని అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ రాజేష్ రాజ్ తేలు మాట్లాడుతూ .. 'కౌసల్య తనయ రాఘవ సినిమా చాలా బాగా వచ్చింది. మేం అవుట్ పుట్ చూశాం. అందరం సంతృప్తిగా ఉన్నాం. మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. ఆర్ఆర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. నాకు అవకాశం ఇచ్చిన రత్నాకర్ గారికి, స్వామి పట్నాయక్ గారికి థాంక్స్' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756